



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 7 ఆగస్టు 2025 పేజీలు 14

## మాడ్గుల మండలానికి
# రెగ్యులర్ ఎంపిడిఓ లేక ఇబ్బందులు

- ఇక్కడ ఎంపిడిఓగా పనిచేసిన పద్మావతికి ఎస్సీ కార్పోరేషన్ ఈ.డిగా పదోన్నతి
- రెగ్యులర్ ఎంపిడిఓ లేక ఎంపిఓ వేజన్నకు ఇంచార్జ్ ఎంపిడిఓ బాధ్యతలు
- స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండలంలో కీలకమైన ఎంపిడిఓ స్థానం ఖాళీగా వున్న వైనం
- కల్వకుర్తి ఎమ్మెల్యే, జిల్లా అధికారులు ప్రత్యేకచొరవచూపి మాడ్గులకు నూతన ఎంపిడిఓను కేటాయించేలా చూడాలంటున్న స్థానికులు



మాడ్గుల మండల పరిషత్ కార్యాలయం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06):ప్రజలకు మౌళికవసతుల కల్పన మొదలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కీలకభూమిక పోశించే మండల పరిషత్ అభివృద్ధి అధికారి స్థానం ఈ యేడాది మార్చి నెల నుండి ఖాళీగా ఉన్నది. గతంలో ఇక్కడ ఎంపిడిఓగా పనిచేసిన పద్మావతి ఎస్సీ కార్పొరేషన్ ఈ.డిగా డిప్యూటేషన్‌పై వెళ్ళగా ఆమె స్థానంలో జిల్లా అధికారులు ఇప్పటివరకు కొత్త ఎంపిడిఓను కేటాయించలేదు. దీంతో మండల పంచాయతి అధికారి వేజన్న ఎంపిఓగా, ఇంచార్జ్ ఎంపిడిఓగా అధనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే మండల పరిషత్ పరిధిలోని అన్ని గ్రామపంచాయతిల అభివృద్ధికి,పారిశుధ్యం, వీధిలైట్లు, నర్సరీలతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి, వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించాల్సిన ఎంపిఓ బాధ్యతలే కాకుండ నిరుద్యోగులకు స్వయం ఉపాధి రుణాలు మొదలు పెన్షన్లు, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం, ఇందిరాక్రాంతిపథం, పంచాయతిరాజ్ ఇంజనీరింగ్, మిషన్‌భగీరథ వంటి ముఖ్యమన శాఖలు పర్యవేక్షించాల్సిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాధ్యతలను కూడ ఒక్క అధికారి చేపడుతుండడంతో అర్హులకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందడానికి ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. అంతేగాకుండ స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ రిజర్వేషన్ల ఖరారు, వార్డుల విభజన వంటి కసరత్తును ఎంపిడిఓ, ఎంపిఓలు సంయుక్తంగా చేపట్టాల్సి ఉన్నప్పటికి ఎంపిడిఓ స్థానం ఖాళీతో రెండు బాధ్యతలను కేవలం ఒక్క అధికారి నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికైనా స్థానికుల ఇబ్బందులు గర్తించి వెంటనే మాడ్గుల మండలానికి రెగ్యులర్ ఎంపిడిఓను కేటాయించేలా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతి అధికారి ప్రత్యేక చొరవచూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రవర్తన నచ్చలేదట..
# పంపించేశారట..!

- టీసి ఇచ్చి గిరిజన విద్యార్థిని ఇంటికి పంపిన ప్రిన్సిపాల్
- వద్దని వేడుకున్న విద్యార్థి తండ్రి దయచూపని సిబ్బంది



విద్యార్థి రాహుల్‌కు మద్యంతరాన ఇచ్చిన టీసి

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06): అతడు గిరిజన సామాజికవర్గానికి చెందిన విద్యార్థి.. నాలుగేళ్లుగా ప్రభుత్వ గురుకులంలో ఉండి విద్యనభ్యసిస్తున్నాడు. మరో ఆరు నెలలు గడిస్తే విజయ వం తంగా తన హైస్కూల్ విద్యను పూర్తి చేయవచ్చని అను కున్నాడు. ఇంతలోనే అక్కడి ప్రిన్సిపల్‌కు అతడి ప్రవర్తన నచ్చలేదు.. మిగతా విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని సదరు విద్యార్థికి ఇష్టం లేకున్నా టీసి ఇచ్చి ఇంటికి పంపించేశారు. మిగతా 2లో


ఐదేళ్లుగా సంక్షేమ గురుకులంలో ఉంటూ పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థి రాహుల్

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను పాటించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06): తెలంగాణా సిద్దాంత కర్తగా పేరు పొందిన ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ అన్నారు. బుధ ్వారం కాల్లెక్ట్రేట్ కార్యా లయ సమా వేశము హాలు నందు ప్రొఫె సర్ జయశంకర్ చిత్ర పటా నికి జిల్లా అదనపు కలెక్టర్ మరియు అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి లతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మిగతా 3లో




## బోనాలకు వచ్చే భక్తులకు
# సదుపాయాలు కల్పించాలి
### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 06): శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాలకు వేలదిగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తుక్కగూడ మున్సిపాలిటీ రావిరాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఏర్పాట్లును పరిశీలించారు.ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. మిగతా 2లో

# ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు జరగాలి

- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు నిర్వహించాలని, వీలైనంత వరకు ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగే విధంగా ప్రజలలో అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారము కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు నందు జిల్లాలోని అందరూ ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, ఎంఎల్ ఎచ్‌పి లతో సమిక్ష సమావేశం నిర్వహించారు. మిగతా 3లో

## కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఆగస్టు 06) :గత ఎన్నికల్లో ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.బుధవారం ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి, గద్దర్ వర్ధంతి కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు పాల్గొని వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా 250 గజాల ఇంటి స్థలం, 25 వేల రూపాయలు పెన్షన్, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేశం, నక్క జంగయ్య గౌడ్, దక్షిణ తెలంగాణ కన్వీనర్ దుగ్గాణి శ్యామల, అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షుడు జోర్క రాము ముదిరాజ్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు అందేకర్ బాబూలాల్, చిత్రం కృష్ణ, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి, ఎల్బీనగర్ ఇంచార్జ్ భాను ప్రకాష్ రెడ్డి, కాటెపాక స్కైలాబ్, వరలక్ష్మి, నీరజ, రాధ, సురేష్, బచ్చిగళ్ళ రమేష్, సీనియర్ ఉద్యమ నాయకుడు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవర్తన నచ్చులేదట.. పంపించేశారట..!

**మొదటిపేజీ తరువాయి...**

ఆ ప్రిన్సిపాల్ ఇచ్చిన టీసిలో సదరు విద్యార్థి క్యారెక్టర్ గుడ్ అంటూ కితాబునిస్తూనే విద్యా సంవత్సరం మధ్యలో అతన్ని ఇంటికి సాగనంపడం విశేషం. కేశంపేట మండలానికి చెందిన మహాత్మాజ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలోని గిరిజన విద్యార్థి పట్ల చోటుచేసుకున్న సంఘటన ఇది.

### ఐదవతరగతి నుండి అక్కడే ...

షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలానికి చెందిన మహాత్మాజ్యోతిరావు పూలే గురుకుల బాలుర పాఠశాల షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని చటాన్‌పల్లి గ్రామ సమీపంలో కొనసాగుతుంది. ఈ పాఠశాలలో కేశంపేట మండలం పోల్కోనిగుట్ట గ్రామ పంచాయితీ పరిదిలో గల చింతగట్టు తాండాకు చెందిన సబావత్ రాహుల్ 5 వ తరగతి నుండి చదువుకుంటున్నాడు. గత ఐదేళ్లుగా అదే పాఠశాలలో చదువుతున్న రాహుల్ ప్రస్తుతం 10 వ తరగతిలో ఉన్నాడు.

### ప్రవర్తన నచ్చులేదట...

మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల బాలుర పాఠశాలలో ఏడాది క్రితం నూతన ప్రిన్సిపల్ బాద్యత చేపట్టింది. ఐదు సంవత్సరాలుగా అక్కడే చదువుకున్న గిరిజన విద్యార్థి రాహుల్ ప్రవర్తన బాగాలేదని నూతనంగా వచ్చిన సదరు ప్రిన్సిపాల్ విద్యార్థి తండ్రికి సమాచారం అందించింది. దీంతో గురుకుల పాఠశాలకు చేరుకున్న విద్యార్థి తండ్రి సబావత్ రాజు ప్రిన్సిపాల్‌తో మాట్లాడాడు. మీ పిల్లవాడు ప్రవర్తన బాగాలేదని, మిగతా విద్యార్థులకు ఇబ్బందిగా మారుతుందని వెంటనే టీసి తీసుకుని ఇంటికి వెల్లిపోవాలని సూచించారు. చదువు మధ్యలో టీసి తీసుకుని వెల్లిపోతే విద్యార్థి చదువుకు ఇబ్బంది కలుగుతుందని పది పూర్తయ్యేవరకు ఇక్కడే ఉంచుకోవాలని వేడుకున్నారు. ప్రిన్సిపాల్ ఎంతకీ ససేమిరా అనడంతో విద్యార్థి తండ్రి రాజు పాఠశాల నుండి బయటకు వచ్చి ఆలోచన చేసే ప్రయత్నం చేశాడు. అయితే ఇక్కడి నుండి తన కుమారిడితో పాటు టీసి తీసుకునే బయటకు వెల్లాలని ప్రిన్సిపాల్ పాఠశాల నుండి బయటకు వెల్లకుండా తలుపులకు తాళం వేయించిందని విద్యార్థి తండ్రి రాజు మీడియాతో వాపోయాడు. సుమారు అరగంట సమయం వేచి చూసిన తాను 100 కు డయల్ చేయడంతో బలవంతంగా సంతకాలు తీసుకుని టీసి ఇచ్చి ఇంటికి పంపించినట్లు విద్యార్థి తండ్రి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. నిజంగా తన కుమారుడు తప్పు చేస్తే అతడికి క్రమశిక్షణ నేర్పాల్సిన ఉపాధ్యాయులే ఇలా వ్యవహరించడం తగదన్నారు. మరో ఆరు నెలలైతే పదవ తరగతి పూర్తి చేసే తన కుమారుడి పట్ల ప్రిన్సిపాల్ తీసుకున్న నిర్ణయం సరైంది కాదని ఇది తనతో పాటు తన కుమారుడిని మానసిక వేదనకు గురి చేసిందన్నారు. ఐదేళ్లుగా అదే పాఠశాలలో తన కుమారుడు చదువుకుంటున్నాడని ఎప్పుడూ లేని విదంగా ఏడాది కాలం నుంచే కొత్తగా ప్రిన్సిపాల్ వచ్చాక తన కుమారుడిని టార్గెట్ చేశారని ఆరోపించారు.



ఇదేం పద్ధతి అని ప్రశ్నిస్తున్న విద్యార్థి తండ్రి రాజు

### క్యారక్టర్ గుడ్...

విద్యార్థి రాహుల్ కు టీసి ఇచ్చిన సదరు పాఠశాల ప్రిన్సిపాల్ అందులో అతడు మంచి(గుడ్) వాడని కితాబునిచ్చింది. మరి ఆ గిరిజన విద్యార్థి మంచివాడే అయితే పదవతరగతి మద్యలో ఉండగా టీసి ఎందుకు ఇచ్చినట్లు ? అసలు అలా ఇష్టం వచ్చినట్లు ఐదేళ్లుగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థికి చివరిదశలో టిసి ఇచ్చి పంపే అధికారం ఉంటుందా..? అనే ప్రశ్నలు చర్చనీయాంశంగా మారింది.

### ప్రవర్తనలో మార్పు రాకపోవడంతోనే టీసి ఇచ్చాం – ప్రిన్సిపాల్ ప్రీతి

విద్యార్థి రాహుల్ ప్రవర్తన మిగతా విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉండేదని పలు మార్లు అతడిని హెచ్చరించినా మార్పు రాకపోవడంతో టీసీ ఇచ్చి పంపించామని ప్రిన్సిపాల్ ప్రీతి తెలిపారు.

## నెక్నాంపూర్ పెద్ద చెరువు పర్యటన..



మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 6): మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కలిసి నెక్నాంపూర్ పెద్ద చెరువు చుట్టూ ఉన్న జనవాసాలలో నివసిస్తున్న ప్రజల ఇబ్బందులను తెలుసుకొవడానికి బుధవారం పర్యటించడం జరిగింది. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి రికార్డుల ప్రకారము 400 ఏళ్ల పై చిలుకు ఘన చరిత్ర కలిగిన కులికుతుబ్‌షా కాలం నాటి నుండి ఉన్న 99 ఎకరాల నెక్నాంపూర్ చెరువు ప్రస్తుతం పూర్తిగా మణికొండ మున్సిపల్ ప్రజలకు సంబంధించిన మురుగు నీటితో నిండిపోయిందన్నారు. గత ప్రభుత్వం 2022లో సర్వే నెంబర్ 32 నుండి 44వరకు ఉన్న ప్రభుత్వ భూమి ఆదీనంలో ఉన్న శిఖం భూముల్లో పది ఎకరాలు మురుగునీటి శుద్ధి వ్యవస్థను నిర్మించాలని, అభివృద్ధి చేయాలని 22కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. దురదృష్టం ఏంటో కాని 22 కోట్లలో 8 కొట్లు వెచ్చించి అక్కరకు రాని వాకింగ్ ట్రాక్, చిన్న చిన్న బ్రిడ్జిలు మరియు కొంతమేర తదతర పనులు చే శారని, కాని డ్రైనేజి నీరు కలువకుండా, చెత్తా చెదారాన్ని వేరు చేసి చెరువును కాపాడాలని అన్నారు. సమస్యలు అన్ని తీర్చాలని బిఆర్ఎస్ నాయకులు అధికారులకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, మాజీ కౌన్సిలర్ పద్మారావు, నాయకులు కుంభగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేందర్‌నాథ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, మహమ్మద్ ఆరిఫ్, యాలల కిరణ్, సుమనళిని, సుమన్, షేక్ఆరిఫ్, బాబురావు, కందాడ ప్రవీణ్‌కుమార్, తిరుపతి, శేఖర్ తదతరులు పాల్గొన్నారు.

## నులిపురుగులతో జాగ్రత్తలు పాటించాలి

### డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06): నులిపురుగుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని షాద్‌నగర్ డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి సూచించారు. బుదవారం పట్టణంలోని డిప్యూటి డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఈ నెల11న నిర్వహించబోయే నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి సంబందించి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రదానోపాధ్యాయులతో పాటుగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు ఆరుబయట ఆడుకుంటున్నప్పుడు, చేతులు కడుగకుండా ఆహారాన్ని తీసుకున్నప్పుడు, భహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం ద్వారా నులిపురుగులు శరీరంలోనికి సంక్రమిస్తాయన్నారు. నులిపురుగుల పిల్లల కడుపులో ఉండటం మూలంగా వారిలో రక్త హీనత, పోషకాల లోపం, ఆకలి లేకపోవుట, బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. దీంతో పాటు బరువుతగ్గడం, విరోచనాలు, కడుపునొప్పి లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఇలాంటి వారికి ఆల్ఫోండజబుల్ మాత్రలను అందించడం ద్వారా నులిపురుగుల బారిన పడకుండా చూడవచ్చన్నారు. ఈ నెల 11న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు కళాశాలల్లో, ఆర్టీసి బస్టాండ్ తదితర ప్రాంతాల్లో నులిపురుగుల నివారణ కోసం ఆల్ఫోండెజెబుల్ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని వైద్యవాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తామన్నారు. 1 నుండి 19 సంవత్సరాల వయస్సుగల పిల్లలందరికీ ఈ మాత్రలను తప్పకుండా వేయించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, చించోడ్ వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, బూర్గుల వైద్యాదికారి డాక్టర్ రాఘవేందర్, ఎంపిహెచ్ఈవో శ్రావణ్‌కుమార్, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీరామ, అమృత, సిబ్బంది రెడ్యానాయక్, లింగం, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### బోనాలకు వచ్చే భక్తులకు

# సదుపాయాలు కల్పించాలి



**మొదటిపేజీ తరువాయి...** బోనాల ఉత్సవాలకు వివిధ ప్రాంతాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని అది గమనించి భక్తుల జల విద్యుత్ ,రవాణా ,శుభ్రత ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ఛైర్మన్ రెడ్డిగళ్ల రత్నం,బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు జె లక్ష్మయ్య యాదవ్,మాజీ కౌన్సిలర్లు రెడ్డిగళ్ల సుమన్, బాదావత్ రవినాయక్, సప్పిడి లావణ్యరాజు ముదిరాజ్,నాయకులు బాట సురేష్, వెంకట్ రాజి రెడ్డి, యు శ్రీనివాస్ ,నర్సింగ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో ప్లాస్టిక్ నివారణపై ప్రత్యేక రైడ్

### పలు దుకాణాల్లో ఆకస్మిక సోదాలు–జరిమాన విధింపు



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు–06) : పెద్దఅంబర్‌పేట మన్సిపాలిటీ పరిధిలోని పలు దుకాణాల్లో మేనేజర్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం ప్లాస్టిక్ రైడ్ నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్న పలు దుకాణాల పై ఆకస్మిక దాడులు నిర్వహించి పలు దుకాణదారులకు రూ.15 వేలు జరిమాన విధించారు. ఈ సందర్భంగా మేనేజర్ కిరణ్ మాట్లాడుతూ 125 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్‌ను దుకాణదారులు వాడితే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జరిమానతో సరిపెట్టకుండా అవసరమైతే లైసెన్సులు కూడ రద్దుచేస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్సులు లేని దుకాణదారులు వెంటనే మున్సిపాలిటీలో ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలని లేని పక్షంలో దుకాణదారుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన సూచించారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు జరగాలి



సమావేశంలో పాల్గొన్న వైద్యాధికారులు.

**మొదటిపేజీ తరువాయి...**

ఈ సందర్భంఫు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వైద్యాధికారి మరియు ఎంఎల్‌ఎచ్‌పి అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు జరిగేలా బాధ్యత వహించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి, జిల్లాలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న జాగ్రత్తల గురించి తగు సూచనలు చేశారు.వ్యాధి నిరోధక టీకాలు, అసంక్రమిత వ్యాధులు, టీబీ నియంత్రణ కార్యక్రమాల అమలు గురించి సమీక్షించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు జాతీయ నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న వివిధ రిపేరు పనుల గురించి నాణ్యంగా పనులు జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న 87 ఆరోగ్య ఉప కేంద్రాలలో పనులు నాణ్యంగా జరిగే విధంగా చూడాలని, మూడు నెలల్లో పనులు పూర్తయ్యే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది మరియు క్షేత్రస్థాయి సిబ్బంది ఆధార్ బేస్డ్ అటెండెన్స్ సిస్టం ద్వారా ప్రతిరోజు హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో శిశు మరణాలు లేదా మాతృ మరణాలకు సంబంధించి ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. ఈనెల ఆగస్టు 11న నిర్వహించే నులిపురుగుల నివారణ కార్యక్రమం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏమాత్రం అజాగ్రత్త వహించకుండా నిర్దేశిత లక్ష్యాల మేరకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కల్లెక్టర్ హర్ష్ చౌదరి, అడిషనల్ కలెక్టర్ సుధీర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితాదేవి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్, పంచాయతి రాజ్ ఈ ఈ ఉమేష్, డాక్టర్ పవిత్ర మరియు వైద్యాధికారులులు తదితరలు పాల్గొన్నారు.

# గ్రంథాలయ పన్నులను చెల్లించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 06):** గ్రంథాలయాలను అభివృద్ధిపరిచేందుకు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు గ్రంథాలయ పన్నులను తప్పనిసరిగా చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్ అధికారులను ఆదేశించారు. బుధవారం గ్రంథాలయ పన్ను వసూలు కమిటీతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) తన ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రంథాలయ సంస్థలకు ప్రధాన ఆదాయ వనరులు గ్రంథాలయ పన్ను మాత్రమేనని, పన్నుల వసూలు ను బట్టి జిల్లాలో అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు,గ్రామపంచాయతీ లు చెల్లించాల్సిన గ్రంథాలయ పన్నులను సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా గత 5 సంవత్సరాలుగా చెల్లించాల్సిన గ్రంథాలయ బకాయి పన్నును చెల్లించే దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.

గ్రంథాలయాలను జ్ఞానాన్ని పెంపొందించే దిశగా తీర్చిదిద్దాలని, భవిష్యత్ తరాలకు కూడా ఎంతగానో ఉపయోగపడే విధంగా గ్రంథాలయాలను తీర్చిదిద్దాలని ఆయన తెలిపారు. అధికారులు గ్రంథాలయాలను సందర్శిస్తూ అవసరాల మేరకు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను సమకూర్చేందుకు తమ తోడుపాటు అందించాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు, గ్రంథాలయ కార్యదర్శి సురేష్, మున్సిపల్ కమిషనర్లు బలరాం నాయక్, విక్రమ్ సింహారెడ్డి, వెంకటయ్యలు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి కావాలి : కలెక్టర్ మను చౌదరి

### 91వ జయంతిని మేడ్చల్ కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ ఆగస్టు,06):**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ గారి జీవితం అందరికీ ఆచరణీయమై, అత్యంత స్ఫూర్తిదాయకమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు.

బుధవారం మేడ్చల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జయశంకర్ గారి 91వ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి, డిఆర్ఓ హరిప్రియతో కలిసి జ్యోతి ప్రజ్వలన నిర్వహించి, జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ – "తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితం ఆదర్శప్రాయంగా నిలిచింది. ఆయన ఆశయాలు నేటి తరాలకు మార్గదర్శకంగా నిలవాలి. ప్రతి ఉద్యోగి, ప్రతి పౌరుడు ఆయన భావజాలాన్ని అనుసరించి పనిచేస్తే అదే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అవుతుంది," అని అన్నారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఝాన్సీరాణి, వ్యవసాయ అధికారి చంద్ర కళ, కలెక్టరేట్ ఏవో రాంమోహన్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో ప్రొ. జయశంకర్ జయంతి వేడుకలో కలెక్టర్..

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను పాటించాలి

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయ శంకర్ 91 వ జయంతి వేడుకలు పురష్కరించుకొని వారి యొక్క సేవలను కొనియాడారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ బాషలలో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణా ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. తెలంగాణా ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని , తెలంగాణా ఉద్యమ సిదంతా కర్త అని వారి ఉద్యమ స్పర్తిని, సేవలను కొనియాడారు. జయశంకర్ కలలుగన్న తెలంగాణ మనకు సిద్ధించిందని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో వెనుకబడిన తరగతుల అబివృద్ధి అధికారి ఉపేందర్, డిఆర్‌డిఎ శ్రీనివాస్, జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్ పరిస్థితులపై పరిశీలన

### మేడ్చల్‌లో అదనపు కలెక్టర్ రాధికా గుప్త ఆకస్మిక తనిఖీ



**మేడ్చల్‌లో బాలికల హాస్టల్‌లో వసతుల పరిశీలన చేస్తున్న అదనపు కలెక్టర్**

**మేడ్చల్ మేజర్ న్యూస్( ఆగస్ట్, 6):** మేడ్చల్ మండలంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌ను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్త పరిశీలించారు. ఆమెతో పాటు జెడ్పీ సీఈవో కాంతమ్మ, ఎస్సీ అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్ పాల్గొన్నారు.హాస్టల్ భవనం విద్యార్థుల నివాసానికి అనుకూలంగా లేదని గుర్తించిన అదనపు కలెక్టర్, వంటగదితో పాటు హాస్టల్‌లోని అన్ని గదులు, పరిసరాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం ఉన్న భవనానికి బదులుగా వసతి గృహాన్ని తరలించేందుకు అనువుగా ఉన్న జిల్లా పరిషత్ భవనం, ఎంపీడీవో కార్యాలయ భవనాల్లో మౌలిక వసతులను ఆమె పరిశీలించారు. ఈ రెండు భవనాల్లో సౌకర్యాలు దృష్టిలో ఉంచుకుని, వాటిలో ఏదైనా ఒకదానిలో హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆమె సూచనలు ఇచ్చారు.ఈ పరిశీలనలో సహాయ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ తులసి తదితరులు పాల్గొన్నారు.

## బూతు స్థాయి అసిస్టెంట్ల నియామకానికి ప్రత్యేక శ్రద్ధ

### జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 06):** వికారాబాద్ జిల్లాలో పోలింగ్ కేంద్రాలకు ప్రతి పార్టి నుండి బూతు స్థాయి అసిస్టెంట్లు నియామకానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారము అదనపు కలెక్టర్ ఛాంబర్ లో పోలింగ్ స్టేషన్ ల హేతుబద్ధీకరణకు సన్నాహాలు, కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు తో పాటు భవనాల గుర్తింపు తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రాజకీయ పార్టీలనుద్దేశించి అదనపు కలెక్టర్ సుదీర్ మాట్లాడుతూ... బూతు స్థాయి అసిస్టెంట్లు ప్రాధాన్యత ఎంతో అవసరమని, వారి నియామకానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పోలింగ్ కేంద్రంలో 1200 మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకూడదనే నిబంధనల మేరకు ఎన్నికల కమిషన్ అనుమతి మేరకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు. జిల్లాలో 284 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, బూత్ స్థాయి అసిస్టెంట్ల ను ఏర్పాటు చేసి ఎన్నికల కమిషన్ కు అప్లోడ్ చేసి వారి పర్మిషన్ తెసుకోవలసి ఉంటుందని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లో బిఎల్ఓలు, బిఎల్ఎలు సమన్వయంతో పని చేస్తూ ఓటరు జాబితా లో పేర్లు మార్పులు చేర్పులు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీనారాయణ, డిటి అనిత, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్షలు వెచ్చించి నిర్మించినా.. నిరూపయోగంగా కలకొండ రైతువేదిక..!

- గతప్రభుత్వంలో చంద్రాయన్‌పల్లి-కలకొండ మధ్యలో రూ.21.32లక్షలతో రైతువేదిక నిర్మాణం
- ఊర్లకు దూరంగా వుండడంతో ఈ రైతువేదిక నుండి సేవలందించడానికి జంకుతున్న ఏఇఓలు
- లక్షల నిధులు వెచ్చించి నిర్మించిన రైతువేదిక నిరూపయోగంగా మారినతీరుపై పెదవి విరుస్తున్న స్థానికులు



ఊర్లకు దూరంగా నిరుపయోగంగా కలకొండ రైతువేదిక భవనం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06): వ్యవసాయశాఖ సేవలను రైతులకు మరింత చేరువలోకి తెచ్చేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రైతువేదికల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిన వషయం తెలిసిందే. ఈ మేరకు గత నాలుగేండ్ల కిందట మాడ్గుల మండలం కొల్కులపల్లి, మాడ్గుల, బ్రాహ్మణపల్లి, అందుగుల, ఇర్విన్, కలకొండ, నాగిల్ల వ్యవసాయ క్లస్టర్ల పరిధిలోని గ్రామాలు, తాండాల రైతులకు వ్యవసాయశాఖ సేవలను అందించేందుకు వీలుగా 7 రైతువేదికలు నిర్మించారు. ఒక్కో రైతువేదికకు వ్యవసాయశాఖ, మహత్మాజాతీయ ఉపాధిహామి పథకం నిధులు సుమారు 22లక్షల వ్యయంతో ఒక్కో రైతువేదిక నిర్మాణాన్ని పూర్తిచేశారు. అయితే కలకొండ క్లస్టర్- రైతువేదికను ఇటు కలకొండకు అటు చంద్రయన్‌పల్లి గ్రామాల సమీపంలో గాని, చేరువలో గాని కాకుండ రెండు గ్రామాల మధ్య ఆమనగల్లు - చారకొండ ప్రధాన రహదారి ప్రక్కన నిర్మానుష్య ప్రదేశంలో నిర్మించారు. దీంతో ఈ రైతువేదిక గ్రామాలకు దూరంగా ఉండడంతో క్లస్టర్ పరిధిలోని రైతులు, ప్రజలకే కాకుండ అక్కడ విధులు నిర్వహించాల్సిన ఏఇఓలకు సైతం ఇబ్బందికరంగా మారింది. గతంలో కలకొండ ఏఇఓగా పనిచేసిన శ్వేతరాజేష్‌నాయక్ మెటర్నరీ లీవ్‌పై వెళ్ళగా ఆమె స్థానంలో విధులు నిర్వహించిన మహిళా ఏఇఓలు వాహిని, భార్గవిలు సైతం ఇక్కడ బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితులు నెలకొన్నది. దీంతో ప్రస్తుతం కలకొండ క్లస్టర్ పరిధిలోని రైతులకు కలకొండ, చంద్రాయన్‌పల్లి గ్రామపంచాయతి కార్యాలయాల నుండి మహిళా ఏఇఓ భార్గవి సేవలందించడం జరుగుతున్నది. అంతేగాకుండ ఈ రైతువేదిక భవనానికి నేటికి విద్యుత్ వసతి లేకపోవడంతో పాటు భవనం వినియోగంలో లేకపోవడంతో ఇప్పటికే ఈ రైతువేదిక తలుపులు శిథిలావస్థకు చేరగా రాత్రిపూట అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా మారినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో ఇక్కడ విధులు నిర్వహించాల్సిన వ్యవసాయశాఖ విస్థరణాధికారులు మండల కేంద్రంలోని రైతువేదిక నుండే సేవలందిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా అప్పటి ప్రజాప్రతినిధులు రైతులు, ప్రజలందరికి అనువైన స్థలంలో రైతువేదిక నిర్మించి ఉంటే ఇలాంటి ఇబ్బందులు చోటుచేసుకునే పరిస్థితి దాపురించేది కాదని కలకొండ రైతువేదిక క్లస్టర్ పరిధిలోని ప్రజలు, రైతులు అభిప్రాయపడుతున్నారు. ప్రజాప్రయోజనాన్ని కాంక్షించి లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన రైతువేదిక భవనం ఎవరికి ఉపయోగపడకుండ ఉండడం చూస్తున్న స్థానికులు ఎటుపాలుపోక పెదవి విరుస్తున్నారు.

# ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు





కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06): తెలంగాణ రాష్ట్రమే సాధించడమే ఊపిరిగా తన జీవితాంతం స్వరాష్ట్రంకోసం పరితపించిన మహానీయులు తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయశంకర్ 85 జయంతిని పురస్కరించుకుని బుధవారం మండలంలోని నేదునూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనకే సాగిన ఆయన జీవితం తెలంగాణ సమాజానికి స్ఫూర్తి దాయకమని అన్నారు. ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయం అన్నారు. ఆయన కన్న బంగారు తెలంగాణ కలలసాకారం అయిందన్నారు. జయశంకర్ సార్ తెలంగాణ గుండెల్లో నిలిచిపోయారని అన్నారు.తొలిదశ మలిదశ ఉద్యమాల స్ఫూర్తి ప్రధాత, ఆయన జీవిత చరిత్రను విద్యార్థులు చదివి స్ఫూర్తి పొందాలని హితవుపలికారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్లోరి, కృష్ణ,శ్రీవాణి, ఫిజికల్ డైరెక్టర్ అబ్దుల్లా, డా.ఎం బషీర్, గిరిజ,సర్వర్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

★పులిమామిడి ప్రాథమిక పాఠశాలలో ప్రొపెసర్ కొత్తపల్లి జయశంకర్ 85 వజయంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు దేవేందర్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ స్వరాష్ట్ర కోసం ఆయన తిరగని ప్రదేశం అంటూ లేదని, స్వరాష్ట్రం ప్రయోజనాలను ప్రతి ఒక్కరికి తెలియజేశారని గుర్తు చేశారు. రాష్ట్రం కోసం అజన్మబ్రహ్మచారీగా ఉండి తన కుటుంబాన్ని వదిలి తెలంగాణ సాధనకు కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్,కళావతి,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ముందు ఇచ్చిన హామి మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్లు ఇవ్వాలి

**– ఎమ్మార్పీఎస్ నందిగామ మండల ఇంచార్జ్ చెన్నగల్ల శ్రావణ్**

నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06):తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వృద్ధులు,వితంతువులు, దివ్యాంగులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిని విస్మరించిందని మాదిర రిజర్వేషన్ పోరాటసమితి నందిగామ మండల ఇంచార్జ్ చెన్నగల్ల శ్రావణ్ మాదిగ ఆరోపించారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు 2వేలు, 3 వేలకు బదులుగా వృద్ధులు, వితంతువులకు 4వేల రూపాయల పింఛన్, దివ్యాంగులకు నెలకు 6వేల రూపాయలు ఇస్తామన్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి రెండేళ్ళు కావస్తున్నా నేటికి పాత పింఛన్లకే పరిమితం అయినట్లు ఆయన విమర్శించారు. ఈ మేరకు బుధవారం నందిగామ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నందిగామ గ్రామకమిటి అధ్యక్షులు జాంగారి రమేష్ మాదిగతో కలిసి శ్రావణ్ మాదిగ మాట్లాడుతూ పింఛన్ల పెంపులో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి కైనా నిర్లక్ష్యవైఖరి వీడి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిని అమలుచేసి మాట నిలుపుకోవాలని కోరారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల నెలసరి పింఛన్ సరియైన సమయ పాలన పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నందున ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థపక అధ్యక్షులు పద్మ,శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ నెల 13న హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో బహిరంగసభ నిర్వహించనున్నట్లు తెలిపారు.




# తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి ఔషధం : సిడిపివో శాంతిశ్రీ



మహేశ్వరం మేజర్ న్యూస్ (ఆగస్టు 6): తల్లి ముర్రుపాలు బిడ్డకు ఔష ధమని సిడిపివో శాంతి శ్రీ అన్నారు. బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మహేశ్వరం మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాంతి శ్రీ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు సరైన పోషకాహారాన్ని అందిస్తుంది .చను పాలల్లో విటమిన్లు మాంసాకృతులు, కోవ్వులు మిశ్రమం ఉంటుంది .తల్లిపాలు బిడ్డ జీర్ణ వ్యవస్థకు ఎలాంటి సౌకర్యాన్ని కలిగించవు.మొదటి ఆరు నెలలు ఎలాంటి ఫార్ములా లేకుండా ప్రత్యేకంగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి.తల్లిపాలు తాగే పిల్లలకు చెవి ఇన్ఫెక్షన్లు, శ్వాసకోశ వ్యాధులు, అతిసారం మొదలైన వ్యాధులు వచ్చే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. బాల్యంలో తల్లిపాలు తాగిన పిల్లల ఐక్యు స్థాయి ఎక్కువగా ఉంటుందని ఉన్నారు. తల్లి పాలు ఇవ్వడం వలన తల్లికి రొమ్ము , అండాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది, తల్లికి బిడ్డకు మధ్య అనుబంధాన్ని పెంచుతుందని తెలిపారు.అనంతరం ఉత్తమ దంపతులను సన్మానించటం జరిగింది.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సైదులు , ఎంపీడీవో శైలజ రెడ్డి ,సూపర్వైజర్స్, అంగన్వాడి టీచర్స్ పాల్గొనటం జరిగింది.

# తెలంగాణ కోసం ప్రొ.జయశంకర్ త్యాగం చిరస్మరణీయం

**–బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 6) : తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా అలుపెరగని పోరాటం చేసిన ప్రొ.జయశంకర్ త్యాగం చిరస్మరణీయమని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. ప్రొ.జయశంకర్ జయంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమంలో పోరాడి 67ఏళ్ల తెలంగాణ ప్రజల అకాంక్షకు దిక్సూచిగా నిలిచారన్నారు. భవిష్యత్తుతరాలకు జయశంకర్ మార్గదర్శ కులన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎనలేని కృషి చేసిన వ్యక్తిని స్మరించుకోవడం అందరి బాధ్యత అన్నారు. అనంతరం మాజీ కేంద్ర మంత్రి సుష్మస్వారాజ్ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు జైశంకర్, శర్వలింగం, ఆశోక్, బాల్‌రెడ్డి, గుడుపల్లి మధుసూదన్‌రెడ్డి, పత్తి సత్య నారాయణ, ప్రవీణ్, ఎర్ర శ్రీను, దామోదర్, జయసింహా తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత



కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06): కేశంపేట మండలం లింగంధన గ్రామానికి చెందిన ముత్యాల రాములు కుటుంబానికి బుధవారం కాంగ్రెస్ నాయకులు ఎల్ఓసి ప్రొసీడింగ్‌ను అందజేశారు. రాములు గత కొంతకాలంగా అనారోగ్యంతో భాధపడుతున్నాడు. ఆర్థిక పరిస్థితి బాగా లేని కారణంగా కుటుంబసభ్యులు, స్థానిక నాయకులతో కలిసి ఆర్థిక సహాయం కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిశారు. స్పందించిన ఎమ్మెల్యే రాములు చికిత్సల నిమిత్తం 2.5 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించారు. ప్రొసీడింగ్ అందుకున్న రాములు కుటుంబసభ్యులు ఎమ్మెల్యేకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రొసీడింగ్ అందజేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు రాజేందర్‌రెడ్డి, నాగిల్ల ప్రతాప్, బాలయ్య, పురుషోత్తం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమానికి శక్తి నిచ్చిన మేధావి

# జయశంకర్ సార్...

● బీసీలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని చాటి చెప్పిన మహానేత

● ఆయన పోరాటం అనేక తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది

● జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్

**తాండూరు,మేజర్ న్యూస్(ఆగస్ట్ 06):** తెలంగాణ ఉద్యమానికి శక్తినిచ్చిన మేధావి తెలంగాణ ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక ఉద్యమ తేజం బిసి బిడ్డ ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా తాండూరు పట్టణంలో బుధవారం నాడు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ..... జయశంకర్ కేవలం ఉద్యమ నాయకుడు కాదు తెలంగాణ రాష్ట్రాన్ని బడుగు, బలహీన వర్గాలకి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలన్న దృఢ సంకల్పంతో పని చేసిన మేధోవంతుడు. ఆయన కలలు కన్న తెలంగాణలో బీసీ వర్గాలకు సముచిత ప్రాధాన్యం ఉండాలని, వారిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని స్పష్టంగా పేర్కొన్నాడు అని రాజ్ కుమార్ అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ అనేక సందర్భాల్లో బీసీల స్థితిగతులను విశ్లేషించి, వారి జీవితాల్లో తార్కికమైన మార్పు కోసం ప్రభుత్వ విధానాలు రూపకల్పన చేయాలని పలు సూచనలు చేశారు,ప్రొ. జయశంకర్ గారు చూపిన మార్గం సామాజిక న్యాయం, ప్రాంతీయ సమతుల్యత, వెనుకబడిన వర్గాల సమగ్ర అభివృద్ధి. ఆ ఆశయాలను పునఃస్మరించుకుంటూ,బీసీ హక్కుల సాధన కోసం నిరంతరంగా పనిచేయడమే ఆయనకు నిజమైన గౌరవం అని రాజ్ కుమార్ అన్నారు.



## ఢిల్లీలో జరిగిన బీసీ రిజర్వేషన్‌ల ధర్నాలో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని....

### సీఎంతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డీ



**తాండూరు, మేజర్ న్యూస్(ఆగస్టు 6):** దేశ రాజధాని ఐన ఢిల్లీలోనీ జంతర్ మంతర్ దగ్గర బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు ఇవ్వాలి అని బుధవారం నాడు జరిగిన మహా ధర్నాలో వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డీ కూడా పాల్గొన్నారు. ఈ ధర్నా లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌తో పాటు పలువురు పెద్ద నేతలు పాల్గొన్న విషయం తెలిసిందే. న్యూవ్ ఢిల్లీ లోని జంథర్ మంతర్ దగ్గర జరిగిన ఈ ధర్నా ప్రముఖ నేతల తో దద్దరిల్లి పోహింది. బీసీ లకు వెంటనే 42శా తం రిజర్వేషన్‌లు అమలు చేయాలి అని పలువురు డిమాండ్ చేశారు.బీజేపీ పార్టీ నిర్లక్ష్యం చేస్తే బీసీల అగ్రహానికి గురి కావాల్సి వస్తుంది అని వారు హెచ్చరించారు.

## దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా నోడల్ అధికారి శంకర్ నాయక్...

**దౌల్తాబాద్ ,మేజర్ న్యూస్(ఆగస్టు 06):**మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా నోడల్ అధికారి శంకర్ నాయక్ సందర్శించారు. దౌల్తాబాద్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహించిన నోడల్ అధికారి ఆ బాధ్యతలను నూతన ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందిన టి. వసంతకు ఆ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ, వారి జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దడమే మన ప్రధాన లక్ష్యమని, దానికోసం అధ్యాపకులందరూ సమర్ధవంతంగా పనిచేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల వారి సమస్యలను తెలుసుకున్నారు. వీలైనంత తొందరగా కళాశాలకు, విద్యార్థులకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పిస్తానన్నారు. అనంతరం దౌల్తాబాద్ ఎస్ఐ రాజ్ కుమార్ విద్యార్థులకు సైబర్ క్రైమ్, మారక ద్రవ్యాల నియంత్రణ వంటి విషయాలను వివరిస్తూ, కళాశాలలో విద్యార్థులకు ఎస్ఐ మాట్లాడుతు సెల్ ఫోన్ వాడకం పట్ల, ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు తెలిపారు. అలాంటి మోసాలకు ఎవరైనా పాల్పడినా, ఆ మోసాల వల్ల ఎవరైనా నష్టపోయిన వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్‌కి, మద్యపానం, ధూమపానం వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి శంకర్ నాయక్ ఎస్ఐ రాజ్ కుమార్,ప్రిన్సిపాల్ వసంత ,కళాశాల అధ్యాపకులు, పోలీస్ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధి సాధికారతను సాధించాలి.. : పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి



**పూడూర్ ,మేజర్ న్యూస్ (ఆగస్టు 06):** యువకులు ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించాలని సిఐ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెన్గోముల్ గ్రామంలో ప్రవీణ్, వెంకటేష్ ఏర్పాటు చేసిన పి.వి,టిఫిన్ అండ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను స్థానిక ఎస్సై భరత్ కుమార్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బాగా చదువుకొని ఉద్యోగం రాలేదని నిరాశ చెందొద్దని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల నుండి లోన్ సదుపాయాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అనేక అవకాశాలు ఉన్నాయన్నారు.జూదం,క్రికెట్, సినిమాలు, మతం,మూఢనమ్మకాలు, లాంటివాటికి దూరంగా ఉండాలన్నారు.యువకులు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడొద్దని తెలిపారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి మానవత వాదులుగా నిలవాలని తెలిపారు. సామాజిక సేవలు కార్యక్రమాలు చేసి ఆదర్శంగా ఉండాలన్నారు.యువత ఈజీ మనీ కోసం అలవాటు పడకుండా కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యాదగిరి గౌడ్,డిసిసి జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్,సుధాకర్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు సురేందర్, పరిగి యూత్ అసెంబ్లీ కన్వీనర్ నవీన్ కుమార్,వెంకటయ్య, గ్రామ పెద్దలు రాయిస్ అహ్మద్ ఖాన్,ప్రభు, నరసింహ, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొర్రెములలో శ్రీ మహంకాళి సమేత బ్రహ్మసూత్ర నీలకంఠస్వామి ఆలయ వార్షికోత్సవంలో వైభవంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం





**ఘటకేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగష్టు 06) :** పోచారం మున్సిపాలిటీ పరిధి కొర్రెముల శ్రీ మహంకాళి సమేత బ్రహ్మసూత్ర నీలకంఠస్వామి తృతియ వార్షికోత్సవం మహోత్సవం సందర్భంగా బుధవారం స్వామి వారి కళ్యాణం వేదపండితుల మత్రోచ్ఛరణల మధ్య వైభవంగా జరిగింది. స్వామి వారికి మాజీ సర్పంచ్ ఓరుగంటి కవిత వెంకటేష్ గౌడ్ దంపతులు, మాజీ ఉపసర్పంచ్ కందుల శైలజ రాజు దంపతులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు.

ఈ మేరకు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి గ్యార లక్ష్మయ్య, మాజీ ఎంపిటీసి బొడ్డు వినోద నాగార్జున నాయకులు బండారి శ్రీనివాస్ గౌడ్, మంద సంజీవరెడ్డి, నాగులపల్లి రమేష్, డొంకని బీక్షపతి గౌడ్, బద్దం జగన్ మోహన్ రెడ్డి, వంగూరి శివశంకర్, మాజీ వార్డు సభ్యులు దయ్యాల ఆంజనేయులు, యరుకల దుర్గరాజ్ గౌడ్, గ్రామ నాయకులు తరిణే మహేంద్ర చారీ, కోళ్ళ యాదగిరి, మాటూరి రవి కుమార్, మొగుల్ల సంతోష్ కుమార్ గౌడ్, గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



కీసర,మేజర్ న్యూస్,(ఆగస్ట్ 06):గుండెపోటుతో ఇటీవల మరణించిన బంటు నర్సింగ్ రావు కుటుంబ సభ్యులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగేటి పర్వత్ రెడ్డి పరామర్శించారు. నర్సింగ్ రావు కుటుంబ ఆర్థిక పరిస్థితులను గమనించిన వంగేటి పర్వత్ రెడ్డి ఆ కుటుంబంను ఆదుకునేందుకు మానవత్వంతో 8వేల రూపాయలు, 50 కేజీల బియ్యం, 15 కేజీల మంచి నూనె అందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అంబేద్కర్ సంఘం మాజీ ఉపాధ్యక్షులు బంటు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

▶▶ నర్సప్పగూడలో జిమ్స్ హోమియోపతిక్ ఆసుపత్రి, ఐసిడిఎస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవం

▶▶ తల్లిపాల విశిష్టత, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించిన ఆసుపత్రి వైద్యులు



నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06):తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని జిమ్స్ హోమియోపతిక్ వైద్య కళాశాల, ఆసుపత్రి వైద్యులు తెలిపారు. గర్భిణీలు, బాలింతలు ఆకుకూరలు, పాలు వంటి పౌష్టికాహారాన్ని తీసుకొని తమ ఆరోగ్యంతో పాటు పుట్టిన, పుట్టబోయే బిడ్డ ఆరోగ్య ఎదుగుదలకు తోడ్పాటునందించాలని వైద్యులు సూచించారు. ఈ మేరకు నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో బుధవారం జిమ్స్ హోమియోపతిక్ మెడికల్ కళాశాల, ఆసుపత్రి ఎన్‌ఎస్‌ఎస్ విభాగం, ఐసిడిఎస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో గర్భినీలు, బాలింతలకు పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిపాల వారోత్సవంలో భాగంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ టీచర్లు, జిమ్స్ హోమియోపతిక్ మెడికల్ కళాశాల, ఆసుపత్రి వైద్యులు, గ్రామంలోని బాలింతలు, గర్భిణీలు, మహిళలు హాజరయ్యారు. ఈసందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలంతా తమ శిశువులు, చిన్నపిల్లల మనుగడ, పోషణ, అభివృద్ధికి తల్లిపాలు కీలకమన్నారు. తల్లుల ఆరోగ్యానికి, తల్లిపాలు, పౌష్టిక ఆహారం చాలా ముఖ్యమైనదని వైద్యులు సూచించారు. తల్లిపాలు, పౌష్టికాహారంతో నవజాత శిశువులు అంటువ్యాధుల భారినపడకుండ రక్షిస్తుందని తెలిపారు, బిడ్డకు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో పౌష్టికాహారం, తల్లిపాలు దోహదం చేస్తాయని తెలిపారు. తల్లిపాలు జీర్ణక్రియకు, బిడ్డ సరైన ఎదుగుదలకు ఉపయోగపడుతుందని వివరించారు.అదేవిధంగా పాలిచ్చే తల్లులకు రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం తక్కువ అని, వారి శారీరక ఆరోగ్యాన్ని, శరీర ఆకృతిని సులభంగా తిరిగి తీసుకురావచ్చని వైద్యులు పేర్కొన్నారు. ప్రసవించిన తర్వాత, మొదటి ఆరు నెలల్లో శిశువుకు ప్రత్యేకంగా తల్లిపాలు ఇవ్వాలని తెలియచేసారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ 6నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రాసన, అక్షరాభ్యాసం చేయించి, తల్లి పాలతో పిల్లల ఎదుగుదల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిమ్స్ ఆసుపత్రి వైద్యులు విరాజ్ కుమార్, రమ్య క్రిష్ణ, రోజా, భవ్య శిఖ, ఎన్‌ఎస్‌ఎస్ వాలీంటీర్లు, అంగన్వాడీ టీచర్లు శోభారాణి , డాక్టర్ ఝున్సీ, ఏఎన్‌ఎమ్ రేణుక ఆశా కార్యకర్తలు ఎం.లక్ష్మి , బి.లక్ష్మి, గ్రామ మహిళలు, గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

## బిజేపీ రాష్ట్ర నాయకులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 06) : కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని బిజేపీ రాష్ట్ర నాయకులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి అన్నారు. మహా అభియాన్ సంపర్క్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని మండల అద్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గోగిరెడ్డి లచ్చిరెడ్డి మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాలకు అధిక నిధులు మంజూరు చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీదేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ 420 హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు , హైమాక్స్ లైట్లు, వీధి దీపాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింజమూరి వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు దన్నే భాషయ్య, మారమోని శ్రీశైలం, పాండాల జంగయ్య గౌడ్, మెందు వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సందీప్, సీనియర్ నాయకులు భిక్షపతి, ఐలయ్య, పూర్ణ చంద్ర గౌడ్, రాజమల్లేష్, బూత్ అద్యక్షులు శేఖర్ గౌడ్, రావుల పవన్, వెంకట్ రెడ్డి, నాని, శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్ మండలానికి 15మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06): రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కడ్తాల్ మండలానికి 15మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు కేటాయించబడ్డట్లు మండల తహసీల్దార్ ముంతాజ్‌బేగం తెలిపారు. కేటాయించబడిన సర్వేయర్లు బుధవారం నుండి 40రోజుల పాటు శిక్షణ తీసుకునేలా అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె వివరించారు. ఈ మేరకు మండలానికి కేటాయించబడ్డ సర్వేయర్ల వివరాలను తహసీల్దార్ వెల్లడించారు.

# ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులు





కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06): తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమకారుడు, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. జయశంకర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలను గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బీఆర్ఎస్ నాయకులు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ లక్ష్మినారాయణగౌడ్, మాజీ జడ్పిటిసి పల్లె నర్సింగ్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, నాయకులు యాదగిరిరావు, జమాల్‌ఖాన్, నవీన్‌కుమార్, శ్రీశైలంగౌడ్, వెంకట్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, కృష్ణయ్యలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కేశంపేట మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ఏర్పాటు కోసం సాగిన తొలి, మలి దశ ఉద్యమాల్లో జయశంకర్ పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, పర్వతాలు, భాస్కర్ నాయక్, భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కె. శ్రీకాంత్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శంకరయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు.

# కమీషనరేట్ కార్యాలయం ముట్టడికి బయలు దేరిన మధ్యాహ్న భోజన కార్మికులు



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06): మధ్యాహ్న భోజన కార్మికుల ఫెండింగ్ బిల్లులు చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికులు చలో కమీషనరేట్ కార్యాయల ముట్టడికి తరలారు. బుధవారం సీఐటీయు మండల కన్వీనర్ పాల్గొని మాట్లాడుతూ..మధ్యాహ్న భోజన కార్మికులకు 10 వేల వేతనం, పీఎఫ్,ఈఎస్ఐ, గుర్తింపు కార్డులు, నాలుగు జతల బట్టలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మేనిపెస్టోలో పెట్టిన విధంగా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో కె.శ్రీనివాస్, ప్రభావతి, లక్ష్మమ్మ,విజయమ్మ, లావణ్య,శోభ, అలివేలు, గంగమ్మ, శారత, మంగమ్మ,బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ సొసైటీలో ఆంజనేయస్వామి

▶▶ భూమిని చదును చేస్తుండగా బయటపడ్డ విగ్రహం

▶▶ హర్షం వ్యక్తం చేస్తూ ఆంజనేయ స్వామికి పూజలు చేస్తున్న స్థానిక ప్రజలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 06):జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ పరిధి, ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలో ఆంజనేయ స్వామి విగ్రహం బయటపడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. శ్రీరామ కాలనీ ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలో ప్రభుత్వ స్థలం ఉంది. అక్కడి ప్రజలు ఆ స్థలంలో పార్కు నిర్మించుకోగా, గత మూడు నెలలుగా అందులో చెట్లు చెదలు పెరిగి మట్టితో పేరుకుపోయింది. ఆ మట్టిని స్థానిక యువకులు శ్రీకాంత్, శివ, నాని, వెంకటేష్, మధు సింగ్ లు కలిసి జెసిబి సహాయంతో మంగళవారం ఉదయం చదును చేస్తుండగా ఆంజనేయ స్వామి విగ్రహం బయటపడిందని అక్కడి ప్రజలు తెలిపారు. విషయం తెలుసుకున్న చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భక్తిపారవశ్యంతో అక్కడికి చేరుకొని ఆంజనేయ స్వామిని అక్కడే ప్రతిష్టించి, షెడ్డు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. స్వయంబుగా ఆంజనేయస్వామి వెలవడంతో అక్కడి ప్రజలు త్వరలోనే ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని అక్కడి ప్రజలు కోరారు. బజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కూడా ఇందిరాగాంధీ సొసైటీలో వెలసిన ఆంజనేయస్వామిని దర్శించుకుని పూజలు చేశారని తెలిపారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రాఘువేందర్ రెడ్డి ఆంజనేయ స్వామి ఆలయ పరిసర ప్రాంతంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు.

# కోరలు చాచిన మృత్యువు

● వర్షాకాలం.. పాముల కాలం
● ఆదమరిస్తే... కాటు తథ్యం

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 6):**
వర్షాకాలం ప్రారంభమైందంటే చాలు బుసలు కొడుతున్న పాములు కాటేసేందుకు మాటేస్తుంటాయి. ఆదమరిచి అడుగు వేస్తే పాముకాటుకు గురి కావడం తథ్యం. విషసర్పాల కాటుకు ఎంతో మంది అభాగ్యులు తనువు చాలిస్తుండటంతో బాధిత కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. వికారాబాద్ జిల్లాలో పాముకాటు మరణాలు ప్రతీ సంవత్సరం పెరుగుతుండగా అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలున్నాయి. జిల్లాలో ప్రతీ ఏటా పాముకాటుకు గురై పదుల సంఖ్యలో మృత్యువాత పడుతున్నారు. అందులో రైతులు, చిన్నారుల సంఖ్య అధికంగా ఉంటుంది. వర్షాకాలం ప్రారంభమైందంటే పాములు చల్లదనాన్ని వెతుక్కుంటూ బయటకు వస్తుంటాయి. ఏపుగా పెరిగిన చెట్ల పొదలు, పాత నివాస ఇళ్లలోకి, కప్పలు, ఎలుకలు, క్రిమి కీటకాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పాముల సంచారం ఎక్కువగా ఉంటుంది. ఈ క్రమంలో పొలాల్లో వ్యవసాయ పనులు చేస్తూ కొందరూ, ఇంటి పరిసరాల్లో ఇంకొందరు, రాత్రి సమయంలో ఇంట్లో నిద్రిస్తుండగా మరి కొందరు పాముకాటుకు బలవుతున్నారు. ఖరీఫ్ ప్రారంభం కావడంతో పంట సాగు కోసం రాత్రింబవళ్లు తేడా లేకుండా రైతులు వ్యవసాయ పనులు చేసేందుకు పొలాలకు వెళ్తుంటారు. ఈ క్రమంలో చల్లదానికి బయటకు వచ్చే పాములు కాటేసే అవకాశం ఉంది. అదే విధంగా మైదానాల్లో ఆడుకునే చిన్నారులకు, రాత్రి వేళల్లో నివాస గుడిసెల్లో నిద్రిస్తున్న సమయాల్లో విషసర్పాలు కాటు వేసే ప్రమాదం ఉంది.

**అవగాహన కల్పించడంలో విఫలం**
ప్రభుత్వాసుపత్రుల్లో పాముకాటుకు వ్యాక్సిన్‌లు అందుబాటులో ఉన్నాయని, జాగ్రత్తలు పాటించాలని సూచించాల్సిన అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నారు. పాముకాటుకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యగా ప్రజలకు అర్థమయ్యే విధంగా నాటు వైద్యాన్ని ఆశ్రయించొద్దని, ప్రభుత్వాసుపత్రుల్లో పాముకాటుకు నివారణ వ్యాక్సిన్‌లు ఉన్నాయని గ్రామాల్లో వాల్ పోస్టర్‌లు, కరపత్రాల ద్వారా అధికారులు ప్రచారం నిర్వహించాల్సి ఉండగా అమలుకు నోచుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాముకాటుపై ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**పాముకాటుకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు**
పొలం పనులు చేసే రైతులు, అడవుల్లో కట్టెలు, ఆకుల కోసం తిరిగే వ్యక్తులు, పూరి గుడిసెల్లో నివసించే వ్యక్తులు విష సర్పాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలి. రైతులు రాత్రి వేళల్లో పొలాలకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా టార్చిలైట్ వెంట తీసుకెళ్లాలి. కప్పలు, ఎలుకలు ఎక్కువగా



ఉండే చోట పాములు సంచరించడంతో అప్రమత్తంగా ఉండి పనులు చేసుకోవాలి. పాములు ఎక్కువగా మోకాళ్ల కింది భాగంలో కాటు వేస్తాయి కాబట్టి కాళ్లు పూర్తిగా కప్పినట్లుగా ఉండే చెప్పులను ధరించి, కాళ్ల కిందికి ఉండేలా దుస్తులు ధరించాలి. పాముకాటుకు గురైతే ఆందోళనకు గురి కాకుండా వెంటనే దగ్గర్లోని ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలి.

**పాము కాటుకు ప్రథమ చికిత్స**
పాముకాటుకు గురైన వ్యక్తికి ప్రమాదం లేదనే ధైర్యం చెప్పాలి. కాటు వేసిన చోట సబ్బుతో శుభ్రంగా కడగాలి. వెంటనే కంగారు పడి నాటు వైద్యులను ఆశ్రయించకూడదు. పాముకాటు వేసినప్పుడు నోటితో, బ్లేడుతో కాని గాట్లు పెట్టకూడదు. కాటు వేసిన చోటుకు మూడు అంగుళాల పై భాగాన బట్టతో కట్టాలి. ప్రథమ చికిత్స అందించిన వెంటనే ప్రభుత్వాసుపత్రికి లేదా దగ్గర్లోని అర్హులైన వైద్యులను సంప్రదించాలి.

# శుభ కార్యక్రమంలో పాల్గొన్న పట్నం, బుయ్యని, వర్గం నేతలు...

## విందులో హుషారుగా పాల్గొన్న నేతలు, ఇతరుల నుండి వింత టాక్

**తాండూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 6):**
తాండూరు పట్టణంలోని సాయిపూర్ గల ఒక గృహ ప్రవేశకార్యక్రమంలో బుధవారం నాడు వివిధ పార్టీలకు చెందిన నేతలు, ముఖ్యంగా అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డీ, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డీలు అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఐనప్పటికి తాండూరు నియోజకవర్గం వరకు వచ్చే సరికి చీఫ్ విఫ్, ఎమ్మెల్యేతో పాటు వారి వారి అనుచరవర్గం దూరం.. దూరంగా ఉంటారు. అధికార కార్యక్రమాలతో పాటు పార్టీ ప్రోగ్రామ్స్ లల్లో తరచుగా గొడవలు జరుగుతుంటాయి. తాజాగా ఇటీవల యాలల మండలం దౌలపూర్ గ్రామం దగ్గర ఇంటిగ్రెటెడ్ పాఠశాల శంకుస్థాపన కార్యక్రమంకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో పాటు పలువురు వచ్చినప్పుడు బ్యానర్ పై చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డీ ఫోటో ను వెయ్యలేరు అని పట్నంగ్రూఫ్ కు చెందిన నేతలు నానా అంగమా చేశారు. ఇలాంటి సంఘటనలతో రెండు గ్రూఫ్ ల నేతలు దూరంగానే ఉంటారు. ఐతే ఈ శుభాకార్యక్రమంకు పట్నం మహేందర్ రెడ్డీ తనయుడు పట్నం రినీష్ రెడ్డీ వచ్చారు. ఇక్కడ జరిగిన విందు కార్యక్రమంలో పట్నం, బుయ్యని, వర్గాలకు చెందిన నేతలు ఒకే టేబుల్ పై ఉండడంతో వింత వింతగా చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలు అబ్దుల్ రాహుఫ్, ప్రభాకర్ గౌడ్, మల్లేశం, మసూద్, బిర్కెట్ రఘు, తదితరులు ఉన్నారు.



**కార్యక్రమంలో పాల్గొన్న పట్నం తనయుడు.**

# తాండూరులో ఘనంగా జయశంకర్ జయంతి

## వేడుకల్లో పాల్గొన్న వివిధ ప్రజాసంఘాల నేతలు

**తాండూరు, మేజర్ న్యూస్(ఆగస్టు 6):**
తాండూరు పట్టణంలో బుధవారం నాడు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొపెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రజాసంఘాల నేతలు, పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని ఇందిరా చౌక్‌లో గల జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనస మితి పార్టీ నేత, మాజీ కౌన్సిలర్ ఐన సోమశేఖర్ మాట్లాడుతూ....
తెలంగాణ రాష్ట్ర సాధనకై సాగిన ఉద్యమం జయశంకర్ సార్ మార్గదర్శనంలోనే జరిగింది అని అన్నారు. ప్రజల హక్కుల సాధనకై పోరాటానికి స్ఫూర్తి నిచ్చిన ఉద్యమ చైతన్య మూర్తి, ఆయన కలలు కన్నా ప్రజాస్వామిక తెలంగాణ సాధనకై ప్రభుత్వాలు కృషి చేయాలి అని, లేదంటే మరో ఉద్యమం తప్పదు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక ప్రతినిధులు, ప్రజా సంఘాల నేతలైన విజయ్ కుమార్, శ్రీనివాస్, పర్యాద రామకృష్ణ, శ్రీనివాస్ చారి, రవీందర్ రెడ్డీ, నూరుద్దీన్, సురేష్, రిటైడ్ జిల్లా యువజనుల సర్వీసుల అధికారి హన్మంతరావు. తదితరులు పాల్గొన్నారు.



**జయశంకర్ సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నేతలు.**

## కొత్త కోల్కుందలో తల్లి పాల వారోత్సవాలు...



**మోమిన్ పెట్, మేజర్ న్యూస్( ఆగస్ట్ 06):** మోమిన్ పేట మండలం కొత్త కోల్కుందలో తల్లి పాల వారోత్సవాలు బుధవారం నాడు అంగన్వాడీ కేంద్రంలో జరిగాయి. ఈ కార్యక్రమం అంగన్వాడీ టీచర్ ఏ. గౌంగమ్మ ఆధ్వర్యంలో జరగగా మోమిన్ పేట సెక్టార్ సూపర్ వైజర్ పుష్ప లత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుష్ప లత మాట్లాడుతూ...... తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానంగా అని అన్నారు. బిడ్డకి తొలి సారి ఇచ్చే పాలల్లో కోలెస్ట్రామ్ యాంటీ బాడీలు సమృద్ధిగా ఉంటాయని అందుకే తల్లి పాలు బిడ్డకి తొలి వ్యాక్సిన్ అని అన్నారు. కాబట్టి తల్లులు ఆరోగ్య కరంగా ఉండి తమ పిల్లలను ఆరోగ్యంగా తీర్చిదిద్దు కొనుటకు చక్కని పౌష్టికాహారాన్ని అలవాటు చేసుకోవాలని సూపర్ వైజర్ పుష్పలత సూచించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు,గర్భిణులు, కిశోర బాలికలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
## కుర్మనీ కృష్ణ ముదిరాజ్




**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(ఆగస్టు 06):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం కొనసాగిస్తామని కుర్మని కృష్ణ ముదిరాజ్, సత్యం పాల్ ముదిరాజ్ అన్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బిజెపి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సత్యం పాల్ ముదిరాజ్ ,కూర్మని కృష్ణ మన్నే బస్వరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా..
## యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం ముదిరాజ్




**యాలాల మేజర్ న్యూస్ :(ఆగస్టు 06)** బీసీ రిజర్వేషన్లు 42శాతం కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని కాంగ్రెస్ నేతలు బుధవారం యాలాల నేతలు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఢిల్లీ వేదికగా యాలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం ముదిరాజ్ మాట్లాడారు.... తాండూరు బుయ్యాని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీ వేదికగా బీసీ రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు, తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందని గుర్తుచేశారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు వివిధ పార్టీలు పూర్తి మద్దతు ఇస్తోందని ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చేర్మెన్ బాల్ రెడ్డి హన్మంతు మహిపాల్ అనిల్ కుమార్.మహేష్.రాము. శ్రీహరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# “భయాన్ని వదిలి ప్రతిభను వెలికితీయండి”

## విద్యార్థులకు కలెక్టర్ మను చౌదరి



విద్యార్థులకు గణిత బోధనపై సూచనలు చేస్తున్న కలెక్టర్..

**● జగ్గంగూడా రెసిడెన్షియల్ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ : గణిత బోధన, లక్ష్య నిశ్చయంపై విద్యార్థులకు ప్రేరణ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఆగస్టు,06): విద్యార్థులు భయం, బిడియాన్ని వదిలి తమ ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తపరిచినప్పుడే వారి ప్రతిభ, సృజనాత్మకత పెరుగుతుందని మేడ్చల్ మల్కా జిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు. బుధవారం ఆయన మూడు చింతలపల్లి మండలంలోని జగ్గంగూడాలో ఉన్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ (బాయ్స్) వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్, బోర్డుపై లెక్కలు బోధిస్తూ గణితాన్ని సరళంగా అర్థం చేసుకోవడంపై పాఠాలు చెప్పారు. ప్రాక్టీస్ ద్వారా గణితంపై నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. “మీరు భవిష్యత్తులో ఏం కావాలని ఆశిస్తున్నారు?”, “మీ ఆశయం ఏమిటి?” అని విద్యార్థులను అడిగి వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ప్రేరణ ఇచ్చారు. వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే సూచనలు చేశారు. తదనంతరం వసతి గృహంలో విద్యార్థుల సంఖ్యకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. స్టోర్ రూమ్, వంటగది, భోజన ప్రాంగణాలను తనిఖీ చేశారు. అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం ఇవన్నీ మెనూ ప్రకారం అందు తున్నాయా? అన్న అంశంపై అధికారులను ప్రశ్నించారు. విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా చెప్పాలని వారికి సూచించారు. అంది న ఫిర్యాదులపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



“ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఇష్టపడి చదవాలి. వెనుకబడి ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఆటలు, హాబీలతో కూడిన సమతుల్య అభివృద్ధి అవసరం” అని కలెక్టర్ మను చౌదరి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మూడుచింతల పల్లి ఎమ్మార్వో వెంకట నర్సింహా రెడ్డి, ప్రిన్సిపల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 6):** కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఎంపీడీవో ఉషశ్రీ, సూపరిండెంట్ బాలకృష్ణారెడ్డి, కార్యాలయ సిబ్బంది జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉషశ్రీ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని కొనియాడారు.



# మంచి వాతావరణంలో విద్యార్థులను చదివించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06)ః** జిల్లా లో ఉండే అన్ని వసతి గృహాలు, రెసిడెన్సీయల్ గురుకులాల్లో మౌళిక సదుపాయాలు కలిపించి మంచి వాతావరణములో విద్యార్థులు చదువుకునే అవకాశం కలిపించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు ఎస్సి, బిసి, గిరిజన, మైనారిటీ సంక్షేమ అధికారులు, వసతి గృహాల వార్డెన్ల తో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశములో అయన మాట్లాడుతూ జిల్లా లో ఉండే అన్ని వసతి గృహాలకు ఇప్పటికే మొదటి విడత గా మంజూరు చేసిన నిదులతో వసతి గృహాలలో రిపేరు పనులు పూర్తి చేశామన్నారు. ప్రతి వసతి గృహంలో చేసిన రిపేరుకు ముందు ఫోటోలు మరియు తర్వాత ఫోటోలు పంపించాలి. పనులకు సంబంధించిన ప్రతి హాస్టల్ లో రూఫ్ లీకేజీ, టైలెట్స్ , రన్నింగ్ వాటర్, కిటికీలు, తలుపులు , వసతి గృహాల్లో మెనూ ప్రకారం భోజనం, త్రాగునీటికి ఆర్ ఓ ప్లాంట్స్ అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాట్ల పై మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకనూ ఏ హాస్టల్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఎన్ని రూములు ఉన్నాయి , ఏ ఏ పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నవి, చేసిన పనులే కాకుండా ఇంకా మిగిలిపోయిన పనులకు అధికారులు స్క్రూటినీ చేసి ప్రణాలికలు సిద్ధం చేయాలన్నారు. సమస్య ఎక్కడ ఉందొ అధికారులు హాస్టల్స్ ను విజిట్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు.పిల్లలు వారి తల్లి తండ్రులను వదలి చదువు కోసము హాస్టల్ కు వస్తారని, ఎలాంటి సమస్య రాకుండ భోజనం విషయం లో చాలా జాగ్రత్త లు పాటించాలని,మెనూ ప్రకారం భోజనం తయారు చేసేటప్పుడు నాన్యత ప్రమాణాలు పాటించాలని, పోషకహారము అందించాలని ఆదేశించారు.

కెజిబివిలు, హాస్టల్‌లో పిల్లల చదువుపై హాస్టల్ వార్డెన్‌లు బాధ్యత వహించాలని, విద్యార్థుల చదువులో ఉత్తీర్ణ త, హాజరు శాతం పై అరా తీశారు. బాలికల వసతి గృహల్లో తల్లి తండ్రులను తప్ప ఎవ్వరిని కూడా అనుమతించ రాదని, అధికారుల కు ఆదేశించారు. వైద్య బృందాలు ప్రతి హాస్టల్ ను విజిట్ చేసి విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయాలనీ వైద్య అధికారికి ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్తానిక సమస్టలు) సుదీర్, ట్రిని కలెక్టర్ హర్స్ చౌదరి ,డి ఆర్ డి ఏ శ్రినివాస్, సంక్షేమ అధికారులు కమలాకర్ రెడ్డి, ఉపేందర్, జిల్లా వైద్యాదికారి లలితా దేవి, సివిల్ సప్లయ్ సుదర్శన్,మైనార్టీ అధికారి రాజేశ్వరి ,ఎస్సి, బి, సి, గిరిజన వసతి గృహాల వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఉన్నత చదువును అందించాలి...



**మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 6)ః** విద్యార్థులకు ఉన్నత చదువును అందించాలని సుశీంద్రరావు అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశబూలలో నూతనంగా ఏర్పాటుచేసిన లైబ్రరి, సైన్స్‌ల్యాబ్, మరియు కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యాధికారి సుశీంద్రరావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు మెరుగు పడడానికి ఈ సదుపాయాలు ఎంతోగానో దోహదపడుతాయని అన్నారు. విద్యార్థులు ఈ ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామక్రిష్టారెడ్డి, మాజీ సర్పంచ్ యాలల నరేష్, ప్రాధానోపాధ్యాయులు నిరంజన్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## త్వరలో కూరగాయల మార్కెట్ ప్రారంభం

### పిఏసిఎస్ చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి



ఆరుట్లలో నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ పనులను పరిశీలిస్తున్న పిఏసిఎస్ చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి

**మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 06) :** మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్మించిన కూరగాయల మార్కెట్‌ను త్వరలోనే ప్రారంభించి రైతులకు, గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు పిఏసిఎస్ చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన కూరగాయల మార్కెట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూరగాయలు అమ్ముకోవడానికి 50 శాతం షెడ్లను గ్రామస్థులకు, మిగతా 50 శాతం షెడ్లను సమీప గ్రామాల వారికి కేటాయించనున్నట్లు చెప్పారు. కావునా కూరగాయల మార్కెట్‌ను రైతులు, ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రోటోకాల్ పాటించారా...?

### జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి



**కందుకూరు, మేజర్‌న్యూస్**

**(ఆగస్టు 06):** ప్రోటోకాల్ బీఆర్ఎస్ నాయకులు పాటించారా అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి ప్రశ్నించారు. బుధవారం ఓ ప్రకటనలో తెలుపుతూ.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఎన్నోసార్లు అధికార కార్యక్రమాలలో ప్రోటోకాల్ మరిచిన విషయం మీకు తెలియదా ఆయన ఆరోపించారు. అధికార కార్యక్రమాలలో కేటీఆర్ ప్రక్కన కూర్చున్న తీగల కృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్యే కాదా..? మాజీ ఎంపీపీ తీగల విక్రమ్ రెడ్డి చేత ఓటుఆఫ్ థ్యాంక్స్ చెప్పించింది మీరే కదా అని అడిగారు. ఇవన్నీ మరిచిపోయి ప్రోటోకాల్ విషయం రగడ చేయడం సరైంది కాదని పాండురంగారెడ్డి అన్నారు.

# తడి - పొడి వ్యర్థాల వేరు ప్రధానం : వెంకట్ రెడ్డి

- దమ్మాయిగూడ మున్సిపాలిటీలో ఇంటింటికీ అవగాహన
- జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించిన అధికారులు

**కీసర,మేజర్ న్యూస్ ఆగస్టు 6:**
పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని, తడి-పొడి వ్యర్థాల వేరు ద్వారా సమగ్ర స్వచ్ఛత సాధ్యమవుతుందని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం మున్సిపాలిటీ పరిధిలో తడి, పొడి వ్యర్థాల వేరు చేయడంపై ఇంటింటికీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది మైక్ ద్వారా ప్రచారం నిర్వహించి, పాంప్లెట్‌లు పంపిణీ చేశారు. గృహాల వద్దకు వెళ్లి తడి, పొడి వ్యర్థాల వేరు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. తడి వ్యర్థాల ద్వారా గృహస్థాయిలో కంపోస్టింగ్ చేయవచ్చని, పొడి వ్యర్థాలను పునర్వినియోగానికి పంపడం వల్ల కాలుష్యం తగ్గుతుందని తెలిపారు.
కమిషనర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ –
"శుభ్రత ప్రతి ఇంటినుంచి ప్రారంభమవాలి. తడి-పొడి వ్యర్థాల వేరు మన బాధ్యత. ఇది పర్యావరణ పరిరక్షణకు తొలి మెట్టు" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఏ. వెంకటేశం, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, పంచాయతీ కార్యదర్శి నారాయణ గౌడ్, పారిశుద్ధ్య సిబ్బంది, వార్డు అధికారులు, కాలనీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**ప్రొ. జయశంకర్ జయంతి వేడుకలు**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మౌలికంగా నిలిచిన సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి అర్పించి, సేవలను గుర్తుచేసుకున్నారు.
అధికారులు మాట్లాడుతూ –
"తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రొ. జయశంకర్



పోరాటం చారిత్రాత్మకం. నూతన తరాలకు ఆయన ఆశయాలు మార్గదర్శి" అని అన్నారు.
ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించి, ఆయన ఆశయాలకు అనుగుణంగా ఆచరణ కొనసాగుతుందని పేర్కొన్నారు.




# తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్...

- జయశంకర్ సార్ సేవలను మరువలేము
- పీర్జాదిగూడ నగర కమిషనర్ త్రిలేశ్వర్ రావు
- పీర్జాదిగూడలో ప్రొ. జయశంకర్ జయంతి వేడుకలు

**మేడిపల్లి మేజర్ న్యూస్ ఆగస్టు 6 :**
తెలంగాణ సిద్ధాంతకర్త కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని బుధవారం పీర్జాదిగూడ నగర పాలక సంస్థలో ఘనంగా నివాళులర్పించారు. కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి నగర కమిషనర్ త్రిలేశ్వర్ రావు కార్యాలయ సిబ్బందితో కలసి ప్రొ. జయశంకర్ కి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జయశంకర్ సేవలు మరువలేనివని, తన జీవితాన్ని తెలంగాణ కోసం అర్పించిన మహోన్నతమైన వ్యక్తి అని,నేటి యువత జయశంకర్ సార్ ఆశయాలు కొనసాగించాలని కమిషనర్ త్రిలేశ్వర్ రావు సూచించారు.ఈ



ప్రొ. జయశంకర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న కమిషనర్ త్రిలేశ్వర్ రావు

కార్యక్రమంలో ఉప కమిషనర్ శోభశంకర్, డీఈ, సాయినాథ్ గౌడ్, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో వైభవంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి





కీసర,మేజర్ న్యూస్:
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును స్వప్నించిన మహోన్నత వ్యక్తి, ఆశయ సాధనకుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని నాగారం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మొదటి దశ తెలంగాణ ఉద్యమంలో విశేషంగా కృషి చేసి, మలిదశలో పథక రచనలో మరింత ప్రయత్నం చేశారన్నారు. కానీ తెలంగాణ సాధన చూడకుండానే మరణించడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు P. C రాములు ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేశారు. సాంఘీక, తెలుగు ఉపాధ్యాయులు పద్మ, వందన, గాయత్రీ, సుప్రజ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, అరవింద్ కుమార్, రఘు, సుమతి A.సంధ్యా రాణి, B. సంధ్యా రాణి, పాండురంగారెడ్డి, సరిత, కమల,వరమ్మ, అర్చన,రమా సత్యశ్రీ, సంజయ్ రాణి, విద్యా వాలంటీర్లు స్వప్న, శ్రీవిద్య, పావని పాల్గొన్నారు.

# అండగా ఉంటాం అధైర్య పడొద్దు...

**పూడూర్ ,మేజర్ న్యూస్ (ఆగస్టు 6):** ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా పూడూర్ మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణం హరికృష్ణ(25) కార్ డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగించేవాడు.ఆర్థిక ఇబ్బందుల భారంతో మనస్థాపం చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.మోటర్ డ్రైవింగ్ యూనియన్ వారు వారి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాలి కానీ ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ బాబు నాయక్ జఫర్,శ్రీనివాస్ చారి, రామచందర్,మల్లేష్,సత్తయ్య రవి,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌కు చందుపట్ల ధర్మారెడ్డి రాజీనామా



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (ఆగస్టు, 06):**
ఎఫ్ఎస్ సిఎస్ డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని మండల పార్టీ బాధ్యులకు అందజేశారు. తన వ్యక్తిగత కారణాలతోనే బిఆర్ఎస్ కు రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

# 75 శాతం సబ్సిడీతో పశుగ్రాస గడ్డి విత్తనాలు

## జిల్లా పశు వైద్యాధికారి సదానందం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06): పాడి రైతులు తమ భూములలో పశుగ్రాసం సాగుచేయడం కోసం పశుసంవర్ధక శాఖ ద్వారా 75% సబ్సిడీ పై మేలుజాతి హైబ్రీడ్ గడ్డి విత్తనాలు జిల్లాలోని అన్ని పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని జిల్లా పశు వైద్యాధికారి సదానందం ఒక ప్రకటనలో తెలియజేశారు.5 కేజీల మినీకిట్స్ పూర్తి ధర రూ.500 కాగా సబ్సిడీ రూ.375 పోను రైతులు చెల్లించ వలసిన ధర రూ.125/– పశువుల మేత కోసం పశుగ్రాసభూములు తక్కువ అయిన ఈ రోజులలో పాడి రైతులు తనకున్న కొద్దిపాటి భూమిలోనే సంవత్సరం పొడుగునా గడ్డి అందుబాటులో ఉంచుకొని అదికంగా గడ్డి ఉత్పత్తి పొంది అదికనీగా పాలు ఉత్పత్తి చేసుకొని రైతులు ఆర్థికంగా ఆరోగ్యంగా లాభాలు పొందవచ్చు.

# డీసీఎం అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో డ్రైవర్ మృతి..



పూడూర్ ,మేజర్ న్యూస్ (ఆగస్టు 6):డీసీఎం అదుపుతప్పి మర్రిచెట్టుకు ఢీకొనడంతో డ్రైవర్ హాజీ పాషా చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం:ఎండి హాజీ పాషా తండ్రి అబ్దుల్ రహీం(24) ఆలంపల్లి వికారాబాద్ డ్రైవర్గా జీవనం సాగిస్తున్నాడు.6వ, తేదీ నాడు రాత్రి1.30 గంటలకు వికారాబాద్ నుండి హైదరాబాద్ పండ్ల మార్కెట్ కు వెళ్తుండగా మార్గమధ్యలో ఎనికె పల్లి గేటు సమీపంలో ప్రమాదం చోటుచేసుకుంది. మృతుడి తలకు శరీర భాగాలకు బలమైన గాయాలు కాగా వికారాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నగరంలోని శిఖర ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఉదయం 9 గంటలకు మరణించినట్లు తెలిపారు.మృతుడు తల్లి షాహిన్ బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# తాండూరు బీజేపీలో విషాధం

## విచారం వ్యక్తం చేసిన జిల్లా కన్వీనర్ బాలేశ్వర్ గుప్తా

**యాలాల మేజర్ న్యూస్:(ఆగస్టు 06)**
తాండూరు బీజేపీ పార్టీలో విషాధం నెలకొంది.తాండూరు మండల అధ్యక్షులుగా కొనసాగుతున్న ప్రభుశంకర్ కన్నుమూశారు.ఈ సంఘటన బుధవారం జరిగింది.తాండూరు మండలానికి చెందిన ప్రభుశంకర్ తాండూర్ బీజేపీ మండల అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితి విషమించడంతో బుధవారం కన్నుమూశారు.ఈ విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా కన్వీనర్ మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, యాలాల బీజేపీ అధ్యక్షులు దేవనూర్ శివకుమార్ విచారం వ్యక్తం చేశారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించాలని భగవంతున్ని ప్రార్థించారు.

# కళాశాల నూతన వసతి గృహాన్ని నిర్మించాలి

**–ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 6) : కళాశాల నూతన వసతి గృహాన్ని నిర్మించి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్, బ్యాగరి అరుణ్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ ఎస్సీ బాలికల, బాలుర వసతి గృహాలు నిర్మించాలని బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవో చంద్రకళకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... 2018లో చేవెళ్లకు ఎస్సీ బాలికల, బాలుర కళాశాల వసతి గృహాలు మంజూరయ్యాయని అప్పటి నుంచి ఇప్పటి వరకు అద్దె భవనంలోనే కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చే అద్దె సరిపోకపోవడంతో భవనాలు వసతి గృహాల కోసం యాజమానులు ఇవ్వడం లేదన్నారు. చేవెళ్ల ఎస్సీ నియోజకవర్గం అయినప్పటికి ఎస్సీ బాలుర, బాలికల సమస్యలు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే, అధికారులు స్పందించి ఎస్సీ బాలికల, బాలుర వసతి గృహాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్‌గౌడ్, ఉపాధ్యక్షులు యశ్వంత్, నాయకులు మాల చందు, మణిగౌడ్, భరత్, సాయిచరణ్, వినిత్, సన్నిగౌడ్, రాము, అభిరామ్, విష్ణు, వేణు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ స్ఫూర్తి ప్రదాత జయశంకర్ సార్

★మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 06):స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ అన్నారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో దివంగత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జల్ పల్లి మున్సిపల్ ప్రత్యేక అధికారి వెంకట్ నారాయణ, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్, అధికారులు, సిబ్బంది ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ స్వామి రథోత్సవంలో పాల్గొనండి

★పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డికి ఆహ్వానం అందించిన పద్మశాలి సంఘం సభ్యులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 06): శ్రీరామ కాలనీ శ్రీ భక్త మార్కండేయ స్వామి రథోత్సవంలో పాల్గొనాలని పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డిని జల్ పల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం, పద్మశాలి సంఘం అధ్యక్షులు మస్నా రవికుమార్ కోరారు. ఈ మేరకు బుధవారం శ్రీరామ కాలనీ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పరస్పర పొదుపు సంఘం తరపున పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. శ్రీరామ కాలనీపద్మశాలి పరస్పర పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8న శుక్రవారం మధ్యాహ్నం 3:గంటలకు శ్రీ భక్త మార్కండేయ స్వామి రథోత్సవ కార్యక్రమం ఉంటుందని,ఈ రథోత్సవంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్, పద్మశాలి సంఘం సభ్యులు వీరబత్తినీ రాజు, భాసా శంకర్, అంకం జగన్, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో ప్రొ.జయశంకర్ పాత్ర మరువలేనిది

**–బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 6) : తెలంగాణ చరిత్రలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఎప్పటికి గుర్తిండిపోతారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బుధవారం చేవెళ్లలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ సార్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా ఆయన తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన నిరంతర కృషి, దృఢ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పటికి మరిచిపోరని తెలిపారు. ఉద్యమకారుడి నుండి మహోపాధ్యాయుడి దాకా తెలంగాణకు దిక్సూచిగా నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేరి శివారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు గోనె కరుణాకర్‌రెడ్డి, వెంకటేశ్‌ముదిరాజ్, అబ్దుల్‌గని, క్రిష్ణ, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, శేరి రాజు, వంగా శ్రీధర్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, భాస్కర్, శివకుమార్, పృధ్వీరాజ్, భాస్కర్‌రెడ్డి, మాధవరెడ్డి, శంకరయ్య తదితరులు ఉన్నారు.

## ప్రొ.జయశంకర్ సేవలు వెలకట్టలేనివి

**– పీఏఎసీ చైర్మెన్ వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 6) : తెలంగాణ ప్రజల హృదాయాల్లో ప్రొఫెసర్ జయశంకర్ చిరస్థాయిగా నిలిచిపోతారని చేవెళ్ల పీఏఎసీ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయంతి సందర్భంగా చేవెళ్లలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన జయశంకర్ సేవలు వెలకట్టలేనివన్నారు. ఆయన అందరి హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచిపోయారని, జయశంకర్ ఆశయాల సాధనకు చిత్తశుద్దితో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షులు దేవర సమతావెంకట్‌రెడ్డి, చేవెళ్ల విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షులు అవుసుల శ్రీనివాసచారి, ఉపాధ్యక్షులు వి.ఆనంద్‌చారి, సీనియర్ జర్నలిస్ట్ వడ్ల శ్రీనివాస్‌చారి, విశ్వకర్మ సంఘం సీనియర్ నాయకులు, విశ్వకర్మ కమిటీ సభ్యులు శేఖర్‌చారి, శ్రీనివాస్‌చారి, రాజు తదితరులు ఉన్నారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**– తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 6) : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.హన్మంత్‌రావు అన్నారు. సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం చేవెళ్లలో సంఘం సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డీఎస్సీ–2003 ఉపాధ్యాయులకు కోర్టు సూచనమేరకు ఓల్డ్ పింఛన్ విధానాన్ని అమలు చేయాలని, కామన్ సర్వీస్ రూల్స్ అమలుకు ప్రయత్నం చేయాలన్నారు. కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలన్నారు. ఆదర్శ పాఠశాల ఉద్యోగులకు జీవో 010 ప్రకారం జీతాలు చెల్లించాలన్నారు. పెండింగ్ బిల్లులు, పీఆర్సీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కోట్ల కాశీరావు, గౌరవ అధ్యక్షులు గణపురం సురధీర్, మండల కోశాధికారి దూత కృష్ణ, అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, మోర లక్ష్మణ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ఈనెల 11వరకు ఎముకలు, కీళ్ల నొప్పుల కోసం వైద్య శిబిరం




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 6) : ఎముకలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారి కోసం చేవెళ్ల పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ అసుపత్రిలో ఈనెల 11వరకు ప్రత్యేక వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ రామకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... నిపుణులైన ఆర్థోపెడిక్ వైద్యులతో రోగులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి శాస్త్ర చికిత్సలు సైతం ఉచితంగా చేస్తామని చెప్పారు. గత 6నెలల కాలంలో 45మందికి మోకీలు మార్పిడి, తుంటి ఎముక మార్పిడి చికిత్సలు విజయవంతంగా నిర్వహించామన్నారు. ఎముకలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈసమావేశంలో ఆర్థోపెడిక్ వైద్యులు డా.సాయివిక్రాంత్, వంశీ తదితరులు ఉన్నారు.

## మ్యాన్ హోల్ మూతలు సరి చేయండి: షేర్ సింగ్ యోగి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 06):జల్ పల్లి మున్సిపాలిటీ రిలయన్స్ కాలనీలో తెగిపోయిన మ్యాన్ హోల్ మూతలను సరిచేయాలని బిజెపి కార్యకర్త షేర్ సింగ్ యోగి, రిలయన్స్ కాలనీ ప్రజలు కోరారు. గత కొన్ని రోజులుగా రిలయన్స్ కాలనీలో మ్యాన్ హోల్స్ మూతలు సరిగ్గా లేక స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దీంతో కాలనీలోని చిన్నపిల్లలు, ప్రయాణికులు వర్షం కారణంగా అందులో పడే ప్రమాదం పొంచి ఉందని, మున్సిపల్ అధికారులు గ్రహించి రిలయన్స్ కాలనీలో పాడైన డ్రైనేజ్ మ్యాన్ హోల్ మూతలను సరిచేయాలని కోరారు.



## యువతి అదృశ్యం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 06):యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీకి చెందిన ఆయేషా ఫాతిమా సోదరుడు అల్లంకెరే వీరభద్రప్ప మొదటి భార్యకు సుప్రియ అనే కుమార్తె ఉంది. సుప్రియ 5 సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు ఆమె తల్లి మరణించింది. అనంతరం వీరభద్రప్ప మళ్లీ వివాహం చేసుకున్నాడు. అప్పటినుండి సుప్రియ తన తండ్రి, సవతి తల్లితో కలిసి 12 సంవత్సరాల వయస్సు వరకు నివసించింది. గత నాలుగు సంవత్సరాల క్రితం వీరభద్రప్ప తన కుమార్తె సుప్రియను తన సోదరి ఆయేషా ఫాతిమా సంరక్షణలో వదిలి వెళ్ళాడు. ప్రస్తుతం సుప్రియ వయస్సు 17సంవత్సరాలు. అయితే ఈ నెల 5న రాత్రి 11గంటలకు ఆయేషా ఫాతిమా స్నానం చేయడానికి వెళ్లి, తిరిగి వచ్చేసరికి ఇంట్లో సుప్రియ కనిపించలేదు. దీంతో ఆయేషా ఫాతిమా సుప్రియ గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ఫలించకపోవడంతో పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బీసీల కోసం కాదు.. ముస్లింల రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా : బీజేపీ ఆరోపణ

**● కామారెడ్డి డిక్లరేషన్‌పై మాట తప్పింది**

**● బీసీలకు న్యాయం చేయాల్సిందే : డా.మల్లారెడ్డి, బుద్ధి శ్రీనివాస్**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నేతలు..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 6): బీసీల హక్కుల పేరిట ముస్లింలకు రిజర్వేషన్లు కట్టబెట్టే కుట్రకు కాంగ్రెస్ పార్టీ పాల్పడుతోందని మేడ్చల్ అర్బన్, రూరల్ బీజేపీ అధ్యక్షులు డా.ఎస్. మల్లారెడ్డి, బుద్ధి శ్రీనివాస్ తీవ్ర విమర్శలు చేశారు. బుధవారం తూంకుంటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,..

బీసీల కోసం ధర్నా అంటూ ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద కాంగ్రెస్ చేపట్టిన నిరసన ముస్లిం ఓట్ల కోసమేనని ఆరోపించారు. బీసీలకు న్యాయం చేయడానికే ధర్నా అంటున్న కాంగ్రెస్, వాస్తవంగా ముస్లింలకే 90 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్ర పన్నుతోందని విమర్శించారు.

**కామారెడ్డి డిక్లరేషన్ మాట తప్పిందని ఆరోపణ**

ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ప్రస్తుతం బీసీ బిల్లులో 10 శాతాన్ని ముస్లింలకు కేటాయించేలా ప్రయత్నాలు చేస్తున్నదని వారు ఆరోపించారు. దీంతో బీసీలకు వాస్తవంగా అందాల్సిన రిజర్వేషన్లు కేవలం 32 శాతానికి పరిమితం అవుతాయని చెప్పారు. పూర్తిగా 42% రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్‌ను వెలిబుచ్చారు.

**బీసీలకు గౌరవం ఇచ్చిన ఘనత బీజేపీదే**

దేశానికి తొలి బీసీ ప్రధానిని ఇచ్చిన పార్టీగా బీజేపీనే నిలిచిందని, ఇప్పటివరకు 27 మంది బీసీలను కేంద్ర మంత్రులుగా నియమించిందన్నారు. గిరిజనులు, దళితులు, మైనారిటీలకు రాష్ట్రపతి పదవులను కూడా బీజేపీనే కల్పించిందని గుర్తు చేశారు.

**కాంగ్రెస్‌కు బీసీల మద్దతు లేదు కాబట్టి దుస్థితి**

బీసీలు ఇక మౌనంగా ఉండరని, యూపీ, బీహార్, తమిళనాడు, బెంగాల్‌లలో ఎలా కాంగ్రెస్ పార్టీ కనుమరుగైందో, అదే విధంగా తెలంగాణలోనూ అలాంటి పరిస్థితి తప్పదని హెచ్చరించారు.

ఈ సమావేశంలో అర్బన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వరాచారి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కో-కన్వీనర్ శివాజీ రాజు, కొంపల్లి బీజేపీ అధ్యక్షుడు సతీష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



భోజనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ బీ.విజయ్ కుమార్

కొడంగల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 6): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం కొడంగల్ పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను మున్సిపల్ కమిషనర్ బల్‌రాంనాయక్, ఎంఈవో రాంరెడ్డితో కలిసి తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, వంట గది, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

## పీర్జాదిగూడ సమీకృత వ్యర్థాల నిర్వహణ పార్క్‌ను నాగారం ప్రతినిధుల సందర్శన..



మేడిపల్లి మేజర్ న్యూస్ ఆగస్టు 06

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా, నాగారం పురపాలక సంఘం కార్యాలయ ప్రతినిధుల బృందం పీర్జాదిగూడ సమీకృత వ్యర్థాల పార్కును సందర్శించి అక్కడ జరుగుతున్న ఘన వ్యర్థాల నిర్వహణ, యంత్రాల పనితీరుతో పాటుగా తడి చెత్తతో బ్రికెట్స్ తయారీ,కంపోస్ట్ తయారీని సందర్శించి అక్కడ చేపట్టిన నూతన విధానాలను అధ్యయనం చేశారు.వందరోజుల ప్రణాళిక అవగాహన పర్యటనలో భాగంగా పీర్జాదిగూడలో సందర్శించి కొత్త విషయాల అవగాహన పెంచుకోవడం పూర్తిగా సంతృప్తి చెందినట్లు వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# పిల్లల ఆరోగ్య రక్షణకు నులిపురుగుల నివారణ కార్యక్రమం

**● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.సీ.ఉమా గౌరీ**

**● ఆగస్టు 11న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం**

**● మోప్ అప్ డే ఆగస్టు 18న**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు 6):** రాష్ట్రవ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఆగస్టు 11, 2025న ఘనంగా నిర్వహించేందుకు ఆరోగ్యశాఖ సిద్ధమైంది. మందు తినలేకపోయిన పిల్లల కోసం మోప్ అప్ డేను ఆగస్టు 18న నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు.ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరిలో నిర్వహించాల్సి ఉన్నా, అనివార్య కారణాలతో వాయిదా వేసి తాజాగా ఆగస్టులో నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

**అవగాహన, సమన్వయంతోనే విజయవంతం:**

ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డా. సి. ఉమా గౌరి మాట్లాడుతూ – "పిల్లల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు నులిపురుగుల నివారణ ఎంతో అవసరం. ఇవి పోషకాహార లోపాలకు, బలహీనతకు, విద్యాభ్యాసంలో వెనుకబాటుకు కారణమవుతాయి. ప్రతి తల్లి, తండ్రి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలి," అని సూచించారు.

ఈ కార్యక్రమంలో:

1–5 ఏళ్ల పిల్లలు: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా

6–19 ఏళ్ల విద్యార్థులు: ప్రాథమిక, ప్రాథమికోన్నత, హైస్కూల్లు, జూనియర్ కాలేజీల ద్వారా మందులు అందుకోనున్నారు.

**శిక్షణలతో సహా పూర్తిస్థాయి సన్నాహాలు**

మండలస్థాయి శిక్షణలు, హెల్త్ సెంటర్ స్థాయి ప్రణాళికలు పూర్తయ్యాయని ఆమె తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, ఇతర లైన్ డిపార్ట్‌మెంట్స్‌తో సమన్వయంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

**ప్రతి పిల్లవాడికీ మందులు అందేలా చర్యలు**

జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. వీ. కౌశిక్ మాట్లాడుతూ–

"ప్రతి బడిలో, ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో శిక్షణ పొందిన సిబ్బంది, మందులు సిద్ధంగా ఉంటాయి. నులిపురుగుల నివారణ మందులు ప్రతి ఒక్కరికి



చేరేలా మోప్ అప్ డేను ఏర్పాటు చేస్తున్నాం" అని వివరించారు.

**వర్చ్యువల్ సమీక్ష సమావేశం**

ఈ సందర్భంగా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్చ్యువల్ సమీక్ష సమావేశంలో విద్యాశాఖ, బీసీ/ఎస్సీ/ఎస్టీ/మైనారిటీల హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ కార్యాలయం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి అధికారులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలే మనకు మార్గదర్శకం : కమిషనర్ భాస్కర్ రెడ్డి

**నాగారం మున్సిపాలిటీలో ఘనంగా జయంతి వేడుకలు**




**కీసర,మేజర్ న్యూస్ (ఆగస్టు 6):**

తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు బుధవారం నాగారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ– "తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సేవలు అనన్యసామాన్యమైనవి. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని మున్సిపాలిటీ పరంగా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తున్నాం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ బి. సురేష్ రెడ్డి, రెవెన్యూ అధికారి బీ. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.జయశంకర్ చూపిన మార్గంలో కొనసాగేందుకు ప్రతిజ్ఞ తీసుకున్నారు.

# గడి మైసమ్మ తల్లికి వైభవంగా ఫలహారం బండి ఊరేగింపు

**బీజేపీ నేతలు పాల్గొనగా, పెద్ద ఎత్తున ప్రజల హాజరు**



**మేడ్చల్,మేజర్‌న్యూస్(ఆగస్టు6):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో గడి మైసమ్మ తల్లికి శ్రావణ మాస బోనాల సందర్భంగా బీజేపీ యువనేత గౌలికర్ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ రూరల్ మాజీ జిల్లా అధ్యక్షులు పటోళ్ల విక్రమ్ రెడ్డి, బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, "యువనేత గౌలికర్ మహేష్ శ్రద్ధతో, సమర్థవంతం గా ఊరేగింపును నిర్వహించిన తీరు అభినందనీ యం. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతిలో ఎంతో ప్రాముఖ్యమైనది. మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ గ్రామీణ తెలంగాణ సాంప్రదాయానికి ప్రతిబింబం," అని అన్నారు. అదేవిధంగా, గడి మైసమ్మ అమ్మవారి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి, రైతులకు అర్థికాభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. ప్రత్యేక పూజలతో అమ్మవారిని పూజించారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా ఉపాధ్యక్షుడు పాతూరి ప్రభాకర్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు జల్లి శైలజా హరినాథ్, ఎల్లంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు కిషన్ రావు, పాతురు సుధాకర్ రెడ్డి, జాకట్ ప్రేమ్ దాస్, బొజ్జ వంశీ, బొజ్జ రాఘవేంద్ర, రాగం అర్జున్, శ్రీకాంత్, బాబు రాజ్ తదితర బీజేపీ నేతలు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సాధనే ఆశయంగా తన జీవిత లక్ష్యం

★ఆలుపెరగని పోరాటం చేసిన యోధుడు కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి ★జయంతి సందర్భంగా పసునూరి బిక్షపతి చారి కీ జయశంకర్ అవార్డు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 06):తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ 91వ జయంతి సందర్భంగా జయశంకర్ అవార్డు ను విశ్వబ్రాహ్మణ సంఘం రంగారెడ్డి జిల్లా మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ అవార్డు పసునూరి బిక్షపతి చారికి అందజేశారు. బుధవారం నాడు జిల్లా మహనీయుల జయంతి ఉత్సవాల కన్వీనర్ ఆందోజు దయానంద ఆచారి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సహస్ర కన్వెన్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి వారి పేరు మీద ఆరుగురు ప్రజాసేవ చేసిన నాయకులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా పసునూరి బిక్షపతి చారి ఆచార్య జయశంకర్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా బిక్షపతి చారి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరగని పోరాటం చేసిన యోధుడు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే నీళ్లు నిధులు ఉద్యోగాలు దక్కుతాయని తెలంగాణ ప్రజల బతుకులు మారుతాయని తెలంగాణ సాధనే ఆశయంగా తన జీవిత లక్ష్యం అని పోరాడిన సిద్ధాంతకర్త జయశంకర్ సార్ అని కొనియాడారు. వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతిపితగా ప్రకటించాలని వారి జయంతి వర్ధంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి, ప్రధాన కార్యదర్శి చెల్లేటి కృష్ణమూర్తి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పులిగిల్ల శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి పెద్దకొలిమి బ్రహ్మచారి, మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు రాపల్లి కృష్ణమాచారి, నరేంద్ర చారి, శ్రీనివాసచారి, ఫిరంగి స్వర్ణ చారి, చంద్రశేఖర చారి, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు0 6) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం త్వరగా ఆమోదించేలా అన్ని రాజకీయ పార్టీలు చొరవ చూపాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, వెంకటేష్, దశరథం, రాములు, రమేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు ఆమోదంలో జాప్యం చేస్తుందని వారు విచారం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదిస్తేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు , బిల్లును అడ్డుకునేవారు బీసీల ద్రోహులుగా మిగిలిపోతారని తెలిపారు.

# ప్రయాణికులకు తాత్కాలిక ఉపశమనం కల్పించి మానవత్వాన్ని చాటుకున్న గ్రామస్తుడు





ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 06) : ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామం నుండి, మాడుగుల మండలం ఇర్విన్ వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న మాలేపల్లి, పోలేపల్లి, గ్రామాల రోడ్డు ,గుంతల మయంగా మారడంతో ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు, ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే గగనంగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గుంతల మయంగా మారడంతో గతంలో ఎన్నోప్రమాదాలు చోటు చేసుకున్న సందర్భాలు ఉన్నాయని ప్రయాణికులు తెలిపారు. ఈ విషయాన్ని గమనించిన మాలేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కళ్ళు విక్రం రెడ్డి తన సొంత నగదును వెచ్చించి ప్రధాన రహదారి పై గుంతల మయంగా మారడంతో రోడ్డుపై మొరం పోయించి గుంతలను పూడ్చి వేయించారని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు తాత్కాలిక, ఉపశమనం కల్పించి మానవత్వాన్ని చాటుకున్న గ్రామస్తుడు విక్రం రెడ్డిని ద్విచక్ర వాహనదారులు, బాటసారులు, ప్రయాణికులు అభినందించినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తెల్లమల్ల జగన్, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, కాంగ్రెస్ నాయకులు జకురం జెల్ల, విజేందర్, రామ్ రెడ్డి, తరుణ్ రెడ్డి, కానుగుల శ్రీధర్, చందు, కిరణ్, తెల్లమల్ల నరసింహ, సామా శ్రీను, రవీందర్, శేఖర్, శివ, భాస్కర్, నరసింహ, భోగం శ్రీకాంత్, యాదగిరి, శ్రీశైలం, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏసిపి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు0 6) : ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ను షాద్ నగర్ లక్ష్మి నారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు రికార్డులు, కేస్ లకు సంబందిచిన వివరాలను సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐ వెంకటేష్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి తగు సూచనలు సలహాలు అందజేశారు. అదేవిధంగా పోలీసు స్టేషన్ సిబ్బంది వర్తికల్ డ్యూటి ల గురించి అరా తీసి, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని వారికి సూచించినట్లు చెప్పారు. గ్రామాలలో సమాచార వ్యవస్థను పటిష్టం పరుచుకోవాలి ఆదేశించినట్లు వివరించారు.

# పేదల అభ్యున్నతికై అహర్నిశలు పాటుపడ్డ గొప్ప నేత గద్దర్ న్యాయవాది లక్ష్మణ శర్మ



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు0 6) : అనునిత్యం పేదల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప నాయకుడు, విప్లవ కవి, ప్రజా గాయకుడు దివంగత గద్దర్ అని న్యాయవాది లక్ష్మణ శర్మ కొనియాడారు. తన ఆట,పాటలతో సమైక్యవాద పాలకుల అణిచివేతలను ఎండగట్టి తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రజాయుద్ధనౌకగా పేరుగాంచిన గద్దర్ ఆయన ఆశయ సాధనకై యువత నడుము బిగించాలని ఆయన కోరారు. ఆమనగల్లు పట్టణంలో బుధవారం హైదరాబాద్ – శ్రీశైలం ప్రధాన రహదారిపై రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద సీనియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపి శెట్టి రాము ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ ద్వితీయ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మణ శర్మ మాట్లాడుతూ ప్రజా యుద్ధనౌక గద్దరన్న అణగారిన హక్కుల పాటగ ,ప్రజల బతుకు బాటగా తన అట, పాట ద్వారా నిరంతరం ప్రజలను చైతన్యనీ చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ముందు వరుసలో నిలబడి కొట్లాడిన వ్యక్తి అని కొనియాడారు. ఇలాంటి ప్రజా కవి నేడు లేక పోవడం మన తెలుగు సమాజానికి తీరనిలోటని వారి ఆశయాలు ఆలోచనలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని లక్మణ శర్మ కోరారు. త్వరలో కల్వకుర్తి పట్టణంలో గద్దర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి కవులు, కళాకారులు, గద్దర్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాలు, బిక్షపతి, బొజ్జన్న, సుధాకర్, రజితక్క, సాత్రి నరసింహ, శేఖర్, సుకుమార్, రవి యాదవ్, మిడ్జిల్ శంకర్, రామస్వామి, మే వెంకటయ్య, సువర్ణ, టి. రాములు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయలు అందించి గొప్ప సహ హృదయాన్ని చాటారు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 06):మాతృదేవోభవ అనాథ ఆశ్రమానికి లక్ష రూపాయలు గొప్ప సహృదయాన్ని చాటారనీ మాతృదేవోభవ నిర్వాహకులు గట్టు గిరి అన్నారు. మాతృదేవోభవ అనాధాశ్రమం ఆద్వర్యంలో మానసిక వికలాంగులకు నూతనంగా నిర్మించ తలపెట్టిన ఆశ్రమాన్ని సందర్శించి అనాథ ఆశ్రమానికి బోర్ ఏర్పాటు చెయ్యటం కోసం తమవంతు సహాయంగా వికారాబాద్ కు చెందినా చింతల శేఖర్ గుప్తా,మద్ది ప్రభాకర్ రెడ్డి,శెట్టి రాజు,శివ ప్రసాద్,సత్యనారాయణ,వెంకటేష్,వీరేశం,రాపక నరేష్,శ్రీను,గూడెం ప్రశాంత్,పాండు లందరూ కలిసి లక్ష రూపాయలను అందించి గొప్ప సహృదయాన్ని చాటారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు.గిరి మాట్లాడుతూ... అడిగిన వెంటనే స్పందించి బోర్ ఏర్పాటుకు సహకరించిన దాతలందరికి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. మానసిక వికలాంగులకు నిర్మించనున్న నూతన ఆశ్రమ నిర్మాణంలో ప్రతి ఒక్కరు తమవంతుగా తోచిన సహాయం అందించాలని ఆయన కోరారు.



# ఆచార్య జయశంకర్ 91వ జయంతి

బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 06):మహేశ్వరం నియోజకవర్గంలోనీ బాలాపూర్ చౌరస్తాలో భారత రాష్ట్ర సమితి మహిళా అధ్యక్షురాలు జమలాపురం సునీత బాలరాజు ఆధ్వర్యంలో జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మీర్ పేట్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు దిండు భూపేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, అనిల్ కుమార్ యాదవ్, దోమలపల్లి రాజకుమార్, పార్టీ నాయకులు దయానంద ముదిరాజ్, సింగం రాజు, మోహన్, రాజేష్, సాయి, సాయిచందు, బిందు, శివ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెఎంసిలో సమస్యలను పరిష్కరించాలి

## కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేసిన ఏసిఎఫ్ బృందం



గండిపేట్ మేజర్ న్యూస్( జులై 06)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల సభ్యుల తో కలిసి బుధవారం బి జె ఎం సి కార్యాలయంలో కమిషనర్ శరత్ చంద్ర కు ఏ సి ఎఫ్ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగాఆల్ కలనీస్ ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ. బీజాపూర్ హైవే నుండి పిబిఇఎల్ సిటీ వరకు రోడ్డు అస్తవ్యస్తంగా మారి స్థానికులు రాకపోకలు సాగించలేకపోతున్నారన్నారు. ఈ ప్రాంతంలో వెంటనే బిటి రోడ్డు పనులు చేపట్టాలన్నారు. దీంతోపాటు వైష్ణవి ఓసిస్ నుండి లోనెట్ట విల్లాస్ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ సరైన పద్ధతులు లేనందున. చిన్నపాటి వర్షాలు కురువగానే ఆ రోడ్ అంతా జలమయం కావడంతో పాటు డ్రైనేజీలు ప్రతినిత్యం పొంగిపొర్లుతున్నాయని తెలిపారు. వైష్ణవి ఓ సి స్ నుండి మూసీ వరకూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులను చేపట్టాలని కోరారు.

వీటితోపాటు వివిధ కాలనీల్లో వీధి దీపాలు విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ స్పందిస్తూ : సమస్యలన్నీ అన్నిటి పైన సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఏసిఎఫ్ సభ్యులు కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ సి ఎఫ్ అధ్యక్షులు వినయ్ కుమార్ రెడ్డి, నదీమ్, నరేందర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలు ప్రజల భక్తి విశ్వాసాలకు ప్రతీకలు

- పోచమ్మ తల్లి విగ్రహం ఆవిష్కరణ
- మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 06): వసంత విహార్లో శ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహావిష్కరణ.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్లోని వసంత విహార్లోశ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహాన్ని మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా రెడ్డి మాట్లాడుతూ....గ్రామదేవతలు ప్రజల భక్తి విశ్వాసాలకు ప్రతికలని అమ్మవారిని మానసికంగా ప్రార్థిస్తూ ఈ ప్రభుత్వం గ్రామాలకు ఇచ్చిన హామీల నెరవేర్చాలని ఆమె దయకే అప్పగిస్తున్నామాని, అమ్మవారి కృప అందరిపై ఉండాలని తెలిపారు. అమ్మవారి ఆవిష్కరణ అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులందరితో కలిసి భక్తిశ్రద్ధలతో గడిపారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సూర్ణ గంటి అర్జున్, అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, పెద్దబావి ఆనందరెడ్డి, పొంగేటి లక్ష్మారెడ్డి, భీమిడి జంగారెడ్డి, పెద్దబావి శ్రీనివాసరెడ్డి, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కాలనీవాసులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన బాటసింగారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు-06) : ఈ నెల 7న జనగాంలో జరగబోయే 4వ తెలంగాణ రాష్ట్రస్థాయి నేషనల్ సెలబ్రేషన్ డే అండ్ కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ఎంపికైయ్యారు. ఈ నెల 5న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో బాలుర 60 మీటర్ల పరుగు పందెంలో 6వ తరగతి చదువుతున్న కొడిశెల విలాస్, బాలికల 60 మీటర్ల పరుగు పెందెంలో గాండ్ల ఈశ్వరి అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో వారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మల్యాల యాదగిరి, వాణిశ్రీ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అథెటిక్స్ పోటీలకు ఎంపికవడం తమకు గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడల్లో పాల్గొంటే శారీరక దారుఢ్యంతో పాటు ఉల్లాసంగా ఉంటారన్నారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా అవకాశాలను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడాదస్తువులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06): కేశంపేట మండల కేంద్రంలో బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన గూడ అంజనేయులు కుటుంబానికి మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి రూ. 5 వేలు, కేశంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్టు గుండ్రాతి రమణగౌడ్ రూ. 5 వేలు, పవన్‌కుమార్‌రెడ్డి రూ. 3 వేలు ఆర్థిక సహాయం అందజేసి కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్రాతి పాండు గౌడ్, పోలెపోగు మురళీమోహన్, రొయ్యల అంజయ్య, ఎడ్మ హరికిషన్‌రెడ్డి, గూడ మల్లేష్, తిమ్మగళ్ల అంజనేయులు, యాదయ్య, కృష్ణయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించనకు కృషి



తలకొండపల్ల మేజర్‌న్యూస్ (ఆగస్టు 06) : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, విద్యార్థుల సంఖ్యను పెంచి, ప్రభుత్వ పాఠశాలను బ్రతికించలనే గొప్ప ఉద్దేశ్యంతో మండల పరిదిలోని చీపునుంతల గ్రామానికి చెందిన రిటైడ్ ఉపాధ్యాయులు ఎర్ర సుధాకరరెడ్డి తన వంతు సహకారంతో సుమారు 30వేల రూపాయల ఖర్చు చేసి గట్టిప్పలపల్లి గ్రామంఓని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డిజిటల్ క్లాస్ రూమ్స్‌లో ఒక ఏడాది కాలానికి ఒకేసారి ఇంటర్నేట్ సౌకర్యం కల్పించారు. అదే విధంగా త్రాగు నీటి కోసం వాడే ఫిల్టర్‌ను బాగు చేయించి అందుబాటులోకి తెచ్చారు. తమ పాఠశాల అభివృద్ధికై కృషి చేసిన రిటైడ్ ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తు విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, నాయకులు రేణురెడ్డి, చీపునుంతల మాజీ సర్పంచ్ బండి రఘుపతి, మాజీ వార్డు సభ్యులు నరేందర్ గౌడ్, నాగరాజు, ఉపాధ్యాయులు రాములయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మా పనులకు మీ బిల్డప్‌లు ..!

- ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు
- కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ నాయకుల ఫైర్




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధినే చూపుకుంటూ కాంగ్రెస్ నాయకులు నేడు బిల్డప్‌లు కొడుతున్నారే కాని కొత్తగా చేసిందేమీ లేదంటూ షాద్‌నగర్ బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు మండిపడ్డారు. బుదవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ షాద్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధిని 90 శాతం పూర్తిచేశారన్నారు. కొన్ని పనులు పెండింగ్‌లో ఉండటంతో అప్పట్లోనే టియుఎఫ్ఐడిసికి రూ. 37 కోట్ల నిధుల కోసం ప్రొసీడింగ్స్ పంపించారనే విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం ఎన్నికలు రావడం తదనంతర పరిణామాల తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌నే కాంగ్రెస్ నాయకులు నేడు చూపుతూ తామే తీసుకువచ్చినట్లు గొప్పలు చెబుతున్నారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు తిరుగుతున్న రహదారులు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనివేనన్నారు. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో జరిగిన అభివృద్ధి కళ్లముందే కనిపిస్తుందని, తమ వెంట వస్తే అభివృద్ధిని చూయిస్తామన్నారు. ఇవన్నీ గ్రహించని కాంగ్రెస్ నాయకులు నేడు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఇకపై అలాంటి మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు నటరాజ్, బచ్చలి నర్సింహ్మ, కానుగు అనంతయ్య, యాదగిరి, నాయకులు పిల్లి శేఖర్, ఆకుల శ్రీను, సలీమ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్ఫూర్తి ప్రదాత జయశంకర్ సార్



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:6) మండల కేంద్రము లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నాడు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్ ఆధ్వర్యంలో జరిగింది. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు బంగారు రామచంద్రయ్య, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్, మాజీ సర్పంచ్ ల సంగ ప్రసిడెంట్ మిది గడ్డ బాబు రావు, మండల యువత అధ్యక్షుడు ధీమా గణేశ్, మాజీ ఎం పి టి సి ప్రమోద్ రావు, మాజీ ఎం పి టి సి రాములు, సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్, మాజీ మండల కోప్షన్ మెంబర్ కోనేరు నర్సింగ్ రావు, ఇంద్రా నగర్ అక్రమ్, అన్వర్, జబ్బార్, అజ్మారి, గుట్టంపల్లి బి. అంజయ్య, రావి ర్యల జాంగిర్ సాబ్. కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే జాతీయ చేనేత దినోత్సవము బిజెపి ఆధ్వర్యంలో యాదాద్రిలో సమావేశం



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:6): రేపు జాతీయ చేనేత దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర బి జే పి అద్యక్షులు రాంచెంద్రారావు ముఖ్య అతిథిగా హాజరై తరని రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు మచ్చ సుధాకర్ రావు తెలిపారు. ఆ వేదిక ఉదయం 10. గంటలకు యాదగిరి గుట్ట వివర్స్ కాలనీ లో జరుగుతుందని మచ్చ సుధాకర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు, చేనేత కార్మికులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, జిల్లా ముఖ్య నాయకులు అందరూ హాజరు కావాలని సుధాకర్ రావు కోరారు.

## శ్రీరామ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా పులి జగదీష్



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 06):**
అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ ఆటో యూనియన్‌కు నూతన అధ్యక్షుడిగా పులి జగదీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం నిర్వహించిన యూనియన్ సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవంగా ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పదవిని చేపట్టిన పులి జగదీష్ మాట్లాడుతూ – “ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి నేను కట్టుబడి పని చేస్తాను. నాపై విశ్వాసం ఉంచి అధ్యక్ష పదవికి ఎన్నుకున్న సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు,” అని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు జగదీష్‌కు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో తాడేం యాదయ్య, వంగరి శ్రీనివాస్, తంటం శ్రీరాములు, ఎం.డి. నఫీస్, కర్ణాకర్, రామ్ రెడ్డి, శ్యామ్, మున్నా, రాజు, ఈశ్వర్, వెంకటేష్, సత్తిరెడ్డి, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో అన్నదాన కార్యక్రమం



దాతలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 06):**
తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పర్పల్లిలో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యాప్రాల్ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ యాదవ్, వారి ధర్మపత్ని వరలక్ష్మి దంపతులు ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సమీప గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించిన దంపతులను ఘనంగా సన్మానించారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరవలేనివి : కమిషనర్ పవన్ కుమార్



ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కమిషనర్ పవన్ కుమార్

**శామీర్‌పేట,మేజర్ న్యూస్ (ఆగస్టు 6):**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన అద్భుతమైన సేవలు ప్రజలు ఎప్పటికీ మరవరని మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ పవన్ కుమార్ అన్నారు. బుధవారం జయశంకర్ జయంతిని పురస్కరించుకుని మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ –“తెలంగాణ ఉద్యమానికి బుద్ధి, త్యాగం, దీక్షకు ప్రతిరూపం ప్రొఫెసర్ జయశంకర్ సార్. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం మనందరి బాధ్యత” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు శోభారాణి, గౌతమి, ఉష తదితరులతో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బంటారం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు : అంగన్వాడి సూపర్ వైజర్ ధనలక్ష్మి




బంటారం మేజర్ న్యూస్ (ఆగస్టు 06)ః బంటారం మండల లో అంగన్వాడి కేంద్రంలో ఆగస్టు 1 ఏడవ తారీకు వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలు బుధవారం బంటారం రెండవ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడం జరిగిందని అంగన్వాడి సూపర్వైజర్ ధనలక్ష్మి తెలిపారుసూపర్వైజర్ ధనలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యత గర్భిణీలు లకు. బాలింతలకు ముర్రపాల ప్రాముఖ్యత గురించి తల్లిపాలు బిడ్డలకు ఇవ్వడం వల్ల మెదడు అభివృద్ధి జరుగుతుంది. జ్ఞాపకశక్తి చురుగ్గా పనిచేస్తుంది అంతేకాక బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తల్లి బిడ్డ కు అనుబంధం పెరుగుతుంది అంతేకాక బిడ్డ పెరుగుదల అన్ని పోషకాలు తల్లిపాలలో ఉంటాయని తెలిపారు. అలాగే ఆరు నెలల్లో నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ధనలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అనుసూజ. రేణుక దేవి గర్భిణీలు బాలింతలు ఆయాలు పాల్గొన్నారు.

## దోమ పాఠశాలలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 06)ః**



తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నికుడు ఆచార్య జయశంకర్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి నీఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సాధనే తన జీవిత ఆశయమనే ఏకైక లక్ష్యంతో తన జీవితాంతం పోరాడి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర స్వప్నాన్ని సాధించిన ప్రజ్ఞావంతుడని తెలియజేశారు. మారుమూల వరంగల్ జిల్లాలో జన్మించి కాకతీ య విశ్వవిద్యాలయం రిజిస్టార్ గా వైస్ చాన్స్‌లర్ గా ఎదిగారని. తెలంగాణ ఒక డిమాండ్.

వోడవని ముచ్చట. ప్రత్యేక తెలంగాణ ఆవశ్యకత వంటి పుస్తకాలు రచించి తెలంగాణ ప్రజలను చైతన్య పరిచిన వ్యక్తి అని కొని ఆడారు. ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ నాన్ ముల్కీ వంటి ఉద్యమాలలో పాల్గొన్నారు. తెలంగాణ వాదులను చైతన్యపరిచారు. తెలంగాణ సాధన కోసం ఆ జన్మ బ్రహ్మచారిగా ఉన్నారు. విద్యార్థులు జయశంకర్ ని ఆదర్శంగా తీసుకుని ఏకైక లక్ష్యంతో పనిచేసి తమ జీవితాలను సుసంపన్నం చేసుకోవాలని సమాజానికి ఆదర్శంగా నిలవాలని తెలియజేశారు. విద్యార్థులు ప్రొఫెసర్ జయశంకర్ జీవిత చరిత్ర గురించి చక్కగా ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ కి నివాళులు అర్పించారు.

## శ్రీ శ్రీ శ్రీ లక్ష్మినరసింహస్వామి టెంపుల్ ఆలయానికి విరాళం అందజేసిన డి. జగత్ రెడ్డి.



**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06)ః** శ్రీశ్రీశ్రీ లక్ష్మినరసింహస్వామి టెంపుల్ ఆలయానికి బుధవారం నాడు గుండాల గ్రామంలో డి.జగత్ రెడ్డి రూ. 20000 విరాళం అందించారు. ఈ కార్యక్రమం లో దోమ మండల మాజీ పి.ఏ.సి. యస్. చైర్మన్ డి.ప్రభాకర్ రెడ్డి సి.ఎచ్. పెద్ద దస్తయ్య, సి.వెంకటయ్య సి.మొగులయ్య సి.దస్తప్ప సి.లక్ష్మయ్య సి.జెనప్ప సి.కిష్టయ్య సి.వెంకటేష్, కుర్వ పూర్ణయ్య, లింగయ్యపల్లి, దస్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల పరిష్కారానికి వేగం పెంచండి : అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



భూభారతీ పెండింగ్ ఫైళ్లను తనికీ చేస్తున్న...
అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**శామీర్‌పేట్,మేజర్ న్యూస్ (ఆగస్టు 6)**
భూభారతి మరియు రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలంటూ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి రెవెన్యూశాఖ అధికారులను ఆదేశించారు.
బుధవారం శామీర్‌పేట్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, భూభారతి ఆన్‌లైన్ ద్వారా, రెవెన్యూ సదస్సులలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులు ఇప్పటివరకు ఎంతవరకు పరిష్కారమయ్యాయో తహసీల్దార్ యాదగిరిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు.
దరఖాస్తుల పరిష్కారానికి జరుగుతున్న ఆలస్యంపై విచారణ నిర్వహించిన అదనపు కలెక్టర్, సాంకేతిక కారణాలు ఉంటే వెంటనే అధిగమించాలని అధికారులకు సూచించారు. ఆన్‌లైన్‌లో మానవీయంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించిన ఆయన, వాటిని తక్షణమే పరిష్కరించాలంటూ స్పష్టంగా ఆదేశాలు జారీ చేశారు.

## ఉద్యోగుల మిత్రుడు మారం జగదీశ్వర్‌కు మేడ్చల్‌లో ఘన సన్మానం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 6):**



ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, అనేక పోరాటాల్లో ముందుండే స్టేట్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీ శ్వర్‌కు జన్మదిన శుభాకాంక్షలతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టిఎన్జీవో కార్యవర్గం బుధవారం ఘన సన్మానం నిర్వహించింది. జిల్లా అధ్యక్షుడు రవి ప్రకాష్, కార్యదర్శి భరత్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో సన్మానించి, హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర సంఘం తదుపరి అధ్యక్ష, కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టిన మారం జగదీశ్వర్, సయిద్ ముజీబ్ హుస్సేనీని కూడా ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టిఎన్జీవో సంఘం విజయవంతంగా నిర్వహించింది.

## పచ్చదనానికి నీరాజనంగా.. పీవీ పాఠశాలలో వనమహోత్సవం వేడుకలు




వనమహోత్సవంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

**మేడ్చల్, మేజర్‌న్యూస్,(ఆగస్టు 6):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని పాపరాయ్ విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం వనమహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో మండల విద్యాధికారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, “పచ్చదనం, పరిశుభ్రత అనేది విద్యార్థి దశ నుంచే అలవాటు కావాలి. నేడు నాటిన చిన్న మొక్క రేపటి మహావృక్షంగా మారుతుంది. వర్షాలు సమయానికి కురవాలంటే మొక్కల సంరక్షణ అవసరం” అని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి శంకరయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, లయన్ క్లబ్ సభ్యులు చల్లా శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, ఫ్రాన్సిస్, పాఠశాల డైరెక్టర్లు రామేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు, నరసింహులు గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.